# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజుల దాసు

తెలంగాణ బుధవారం, 19 - ఫిబ్రవరి - 2025 సంపుటి : 16 సంచిక : 198 పేజీలు 08 వెల : 6/-




## ఇక వ్యూహాత్మక భాగస్వామ్యం!

### ఖతార్ రాజు తమీమ్‌తో ప్రధాని చర్చలు

న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ, ఖతార్ అమీర్ షేక్ తమీమ్ బిన్ హమద్ అల్‌థని మంగళవారం ఢిల్లీలో విస్తృత శ్రేణిలో చర్చలు జరిపారు. ఉభయ దేశాల మధ్య 'ప్రగాఢ, సాంప్రదాయక అనుబంధాన్ని' మరింత పటిష్ఠం చేస్తూ వాణిజ్యం, పెట్టుబడులు, టెక్నాలజీ, ఇంధన శక్తి, ప్రజల మధ్య సంబంధాలపై దృష్టితో 'వ్యూహాత్మక భాగస్వామ్యం'గా భారత్ ఖతార్ సంబంధాలను మార్చడానికి ఉభయ నేతలు నిర్ణయించారు. వారు పరస్పర ప్రయోజనకర 'ప్రాంతీయ, ప్రపంచ సమస్యల'పై కూడా అభిప్రాయాలు తెలుసుకున్నారని విదేశాంగ మంత్రిత్వశాఖ (ఎంఇఎ) వెల్లడించింది. ప్రధాని మోడీ ఆహ్వానంపై ఖతార్ అమీర్ రెండు రోజుల పర్యటన చోటు చేసుకున్నది. ఇది ఆయనకు రెండవ భారత పర్యటన.ఆయన లోగడ 2015లో భారత్‌ను సందర్శించారు. ఆయన పర్యటన 'వృద్ధి చెందుతున్న మన బహుళ దశ భాగస్వామ్యానికి మరింత ఊపు' ఇస్తుందని ఎంఇఎ సోమవారం ఆయన పర్యటన ప్రారంభం కాక ముందు తెలియజేసింది. మంగళవారం ఉదయం ఖతార్ అమీర్‌కు రాష్ట్రపతి భవన్‌లో సాంప్రదాయక గౌరవ వందనం సమర్పించారు. ఖతార్ అమీర్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్వాగతం పలికారు. ప్రధాని మోడీ కూడా ఆ కార్యక్రమానికి హాజరయ్యారు. ఆ తరువాత మోడీ, అమీర్ హైదరాబాద్ హౌస్‌లో పలు ద్వైపాక్షిక అంశాలపై చర్చలు జరిపారు. రెండు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం ఏర్పాటుపై భారత్, ఖతార్ మంగళవారం ఒక ఒప్పందం కుదుర్చుకున్నాయి. ప్రధాని మోడీ, ఖతార్ అమీర్ సమక్షంలో ఖతార్ ప్రధాని, విదేశాంగ శాఖ మంత్రి షేక్ మొహమ్మద్ బిన్ అబ్దుల్ రెహ్మాన్ బిన్ జస్సిమ్ అల్ థని, విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ పత్రాలు మార్చుకున్నారు. 'భారత్, ఖతార్ ప్రగాఢ, సాంప్రదాయక అనుబంధాన్ని మరింత పటిష్ఠం చేస్తూ ప్రధాని

మిగతా 7లో..

### సైబర్ నేరాల కట్టడిలో


# రోల్ మోడల్ తెలంగాణ

### సైబర్ సెక్యూరిటీ కంక్లేవ్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి

- ట్రెజరీ పదానికి అర్థమే మారిపోయింది
- ఆ దిశగా మరింత సాంకేతికత సాధించాలి
- 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌ను ప్రచారం చేయాలి
- సాగు, ఏఐలలో బ్రెజిల్‌తో ఒప్పందం, ఎంవోయూ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణ రాష్ట్రాన్ని సైబర్ సేఫ్ స్టేట్‌గా మార్చేందుకు ప్రభుత్వం తరఫున సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆ దిశగా ప్రపంచంలోనే అత్యాధునిక సాంకేతికతను అనుసంధానం చేసుకోవాలని సూచించారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, సైబరాబాద్ పోలీస్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ సంయుక్తాధ్వర్యంలో మంగళవారం నాడిక్కడి హెచ్‌ఐసీసీలో సైబర్ సెక్యూరిటీ కంక్లేవ్-2025 (షీల్డ్- 2025)ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. సాంకేతిక మార్పులతో ట్రెజరీ అనే పదానికి అర్థమే మారిపోయిందని చెప్పారు. ఒకప్పుడు భౌతికంగా నేరాలు జరిగేవనీ, కానీ ఇప్పుడు ఓ కంప్యూటర్ లేదా మొబైల్ ఫోన్ ఉంటే సాంకేతికతతో ప్రపంచంలో ఎక్కడ నుంచి ఎక్కడికైనా ఆర్థిక నేరాలకు పాల్పడే వీలు ఏర్పడిందన్నారు. ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు, ప్రజలకు తీవ్రమైన ముప్పుగా పరిణమిస్తున్నదని తెలిపారు. గత ఏడాది దేశంలో సైబర్ నేరగాళ్లురూ. 22,812 కోట్లు దోచుకున్నారనీ, ఇది సామాన్యమైన విషయం కాదన్నారు. తెలంగాణ సైబర్ పోలీసులు మాత్రం సమర్థవంతంగా పనిచేస్తున్నారని కితాబిచ్చారు. సహజంగానే ప్రపంచంలో నేరాల రూపు మారుతున్నదనీ, దానికి తగినట్టు ప్రభుత్వాలు తమ విధానాలను మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దీనికోసం దేశమే ఒక యూనిట్‌గా పనిచేయాలని సూచించారు. భౌతిక నేరాలకు పరిమిత పరిధిలో జరుగుతాయనీ, సైబర్ క్రైమ్‌కు ఆకాశమే హద్దు అని చెప్పారు. సైబర్ క్రైం కేవలం ఆర్థికపరమైనదే కాదనీ, డీప్ ఫేక్ టెక్నాలజీ తో లేనిది ఉన్నట్టు, జరగనిది జరిగినట్టు అపోహలు సృష్టించి, సమాజంలో అలజడులు రేకెత్తించే చర్యలు కూడా జరుగుతున్నాయని ఉదహరించారు. ఇలాంటి సైబర్ నేరాల కట్టడి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని భరోసా ఇచ్చారు. దీనికోసం సైబర్ సెక్యూరిటీ సొల్యూషన్స్ కోసం ఎకో సిస్టమ్ వ్యవస్థను ఏర్పాటు చేసి, నిపుణులు, ఐటీ సంస్థలతో కలిసి పనిచేయడానికి అవసరమైన అన్ని వనరులను ప్రభుత్వం సమకూరుస్తుందని హామీ ఇచ్చారు. తెలంగాణను ఆర్థిక, వ్యాపార భద్రతకు కేంద్రంగా మార్చడమే లక్ష్యమని చెప్పారు. సైబర్ నేరాల కట్టడిలో భాగంగా 24 గంటలూ పనిచేసే 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌పై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. సైబర్ క్రైం నుంచి ప్రజల్ని రక్షించేందుకు సైబర్ సెక్యూరిటీ బ్యూరో, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ ఉన్న అతికొద్ది రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి అని గుర్తుచేశారు. గత ఏడాది ఏడు కొత్త సైబర్ క్రైమ్ పోలీస్టేషన్లను ప్రారంభించామని తెలిపారు. నేరం జరిగిన తర్వాత నేరస్తులను పట్టుకోవడం కాదనీ,



నేరం జరగకుండా నిరోధించేలా వ్యవస్థల రూపకల్పన ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ సైబర్ నేరాల ప్రమాదం, దాని నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల్ని వివరించారు. ఢిల్లీ ఎయిమ్స్ ఆస్పత్రి,

మిగతా 7లో..

## రైతుల గోడు పట్టదా రేవంత్ రెడ్డి..?

- సాగుకు నీళ్లు లేక పంటలు ఎండుతున్నాయి
- కాంగ్రెస్ పార్టీకి రైతుల ఉసురు తగులుతుంది
- మేడిగడ్డ ప్రాజెక్టును వినియోగంలో తేవాలి
- ప్రభుత్వానికి జల విధానం లేదా..?
- గందరగోళంకాకిలెక్కలతో కాలం వెల్లదీస్తున్న సీఎం రేవంత్ రెడ్డి
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజం

3లో..

## ఇందూరు గడ్డ..కాషాయానికి అడ్డా

- ఢిల్లీ ఎన్నికల ఫలితాల అనంతరం రాజకీయాల్లో మార్పులు
- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా
- ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రత్యేక వ్యూహరచన



3లో..

### ఆరోగ్యశ్రీకి నిధుల

# కొరత రానివ్వం..

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :


పేద, మధ్యతరగతి వర్గాలు అత్యధికంగా ఆధారపడే వైద్య ఆరోగ్య శాఖకు నిధుల కేటాయింపులో అత్యంత ప్రా ధాన్యత ఇస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అం బేద్కర్ సచివాలయంలో జరిగిన వైద్య, ఆరోగ్యశా ఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రీ బడ్జెట్ సమావేశం లో సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సిం హ అధికారులకు పలు సూచనలు చేశారు. గత దశాబ్ద కాలంగా డ్రగ్స్, ఫుడ్ సేఫ్టీ, మెడికల్ ఎడ్యుకేషన్ విభాగాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని మం త్రులు అభిప్రాయపడ్డారు. ప్రజా ప్రభుత్వం లో ఈ మూడు విభాగాలకు ప్రాధాన్యత ఇచ్చి రాబోయే రోజుల్లో బలోపేతం చేస్తామని తెలిపారు. డ్రగ్స్, ఫుడ్ సేఫ్టీ విభాగాలను ఆధునికీకరిస్తామన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కి రానున్న బడ్జెట్లో సమృద్ధిగా నిధులు కేటాయించి పేద, మధ్యతరగతి వర్గాలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. రానున్న ఏడాదిలో రాష్ట్రంలో వైద్య కళాశాల భవనాలు, ఆసుపత్రుల నిర్మాణం పనులు పూర్తవుతాయని మంత్రులు తెలిపారు. కేంద్ర ప్రాయోజిత పథకాలను పెద్ద సంఖ్యలో వినియోగించుకునేలా అధికారులు కృషి



చేయాలని మంత్రులు ఆదేశించారు. జిల్లా కేంద్రాల్లో సైన్స్ అండ్ టెక్నాలజీ ప్లాంటోరియంలు నిర్మించే ఆలోచనలో ఉన్నట్టు మంత్రులు తెలిపారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టియాన చొంగతా, సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ సెక్రెటరీ అహ్మద్ నదీమ్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఆర్థిక శాఖ జాయింట్ సెక్రెటరీ హరిత తదితరులు పాల్గొన్నారు.

# ఫోర్త్ సిటీ..ఓ రియల్ డ్రామా

- సొంత భూముల రేట్లు పెంచుకోవడానికే సిఎం రేవంత్ రెడ్డి ప్రయత్నాలు
- 36సార్లు ఢిల్లీకి పోయివచ్చినా.. 30 పైసలు కూడా తేలే
- ఆమన్‌గల్ రైతుదీక్షలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

420 దొంగ హామీలు ఇచ్చి రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యార ని మాజీ మంత్రి బిఆర్ఎస్ కార్యనిర్వాహక అ ధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. సర్పంచ్ ఎన్నికలు వస్తున్నాయి కాబట్టే,పథకాల పేరుతో కాం గ్రెస్ ప్రభుత్వం డ్రామాలు చేస్తుందని ఆయ న ఎద్దేవా చేశారు. రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు ప ట్టణంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతుదీక్షలో కేటీఆర్ పా ల్గొని ప్రసంగించారు. సిఎం ప్రతి రైతుకు ఎకరా కు రూ. 17500 బకాయి పడ్డారని, ఈ సొ మ్మును వారి ఖాతాల్లో జమ చేశాకే స్థానిక సం స్థల ఎన్నికల్లో ఓట్లు అడగాలని స్పష్టం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంలో దుర్మార్గపు పాలన నడుస్తుందని విమర్శించారు. ఈ దరిద్రపు పాలనలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషం గా లేదని, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతులు రాజుల బతికారని, కేసీఆర్ రైతుబంధు వేస్తే రేవంత్ ఇంకా వేస్తాననే అంటున్నాడని విమర్శించారు. కొడంగల్‌కు వలస వెళ్లిన రేవంత్‌రెడ్డి అక్కడ ఎవరికీ న్యాయం చేయలేదని, సొంత నియోజకవర్గం అయిన కల్వకుర్తి, అచ్చంపేటలకు ఏ ఒక్క పని చేయలేదని ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి అత్తగారి ఊరు కల్వకుర్తిలో ఉన్న ఆడబిడ్డలకు రూ. 2500 ఇవ్వలేదు, తులం బంగారం ఇవ్వడం కాదా మెడలో పుస్తెల తాడు కూడా పట్టుకొని పోతాడంటూ కేటీఆర్ ఘాటు గా విమర్శించారు. ప్రభుత్వానికి ఇంటికి పం పించే ఉపాయం లేదా అని అన్ని వర్గాల ప్రజలు అడుగుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రిని తిట్టని తిట్లు ప్రజలు తిడుతున్నారని తెలిపారు. ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ పేర్లతో కాంగ్రెస్ డ్రామాలు చేస్తుందని మండిపడ్డారు. వెల్దండలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబానికే 500 ఎకరాల భూమి ఉందని, ఎన్నికలు అయ్యాక 1000 ఎకరాలు కొనుగోలు చేశారని ఆయన ఆరోపించారు. తన భూముల రేట్లు పెంచుకోవడానికే ఫోర్త్ సిటీ అంటున్నారని, రేవంత్‌రెడ్డికి రాష్ట్రం అవసరం లేదని రియల్‌ఎస్టేట్ మాత్రమే ఉంటే చాలని విమర్శించారు. రేవంత్‌రెడ్డి 36 సార్లు ఢిల్లీకి పోయిండు కాని రాష్ట్రానికి 30 పైసలు కూడా తేలేదని ఆరోపించారు. కాంగ్రెస్ 14నెలల కాలంలో 430 రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, గురుకులాలు నిర్వీర్యమయ్యాయని, గురుకులాల్లో వసతులు లేక 56 మంది బిడ్డలు చనిపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ రైతుధర్నాలో మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, సబిత ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీలు సురబి వాణిదేవి, నవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గుర్కా జైపాల్‌యాదవ్, గువ్వల బాలరాజ్, మర్రి జనార్ధన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, అంజయ్య యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, డిసిసిబీ డైరెక్టర్ గంపా వెంకటేష్ గుప్తా, మాజీ జెడ్పిటీసీలు జర్పుల దశరథ్ నాయక్, నేనావత్ అనురాధ పత్యానాయక్, కల్వకురి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం తదితరులున్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం, 19-02-2025
2

## ఇంటి పన్ను సకాలంలో చెల్లించాలి కార్యదర్శి బలరాం



టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం


పిట్ల మండల కేంద్రంలోని పంచాయతీ సిబ్బంది పన్నులపై దృష్టి పెట్టారు ఇంటి పన్ను నీ సకాలంలో చెల్లించి గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని పంచాయతీ కార్యదర్శి బలరాం అన్నారు. ఈ సందర్భంగా ప్రజలు గ్రామ పంచాయితీ సిబ్బందికి సహకరించి పన్నులు సకాలంలో చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్ కిష్టారెడ్డి జూనియర్ అసిస్టెంట్ సిబ్బంది వసంత్ పాల్గొన్నారు.

## వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా కార్యచరణ రూపొందించాలి

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

రానున్న వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా కార్య చరణ రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఇతర ముఖ్య కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో సాగునీరు, త్రాగునీరు, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రబీ సీజన్ కు సాగునీటి సరఫరా, యూరియా కొరత, రేషన్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ పాఠశాలల సందర్శన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వచ్చే వేసవికాలం దృష్ట్యా ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా కార్యచరణ రూపొందించి నిరంతరం నీటిని అందించే విధంగా ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలని తెలిపారు. రబీ సీజన్ కొరకు సాగునీటి సమస్య లేకుండా ప్రాజెక్టులు, చెరువులపై సమీక్షించి ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. వ్యవసా య సాగులో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఈ నేపథ్యంలో యూరియా కొరత లేకుండా చూడాలని తెలిపారు. వేసవికాలంలో వ్యవసాయా నికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని తెలి పారు. అర్హత గల ప్రతి రైతుకు రైతు భరోసా అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజాపాలనలో రేషన్



కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తులలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేసేందుకు చర్యలు అధికారులను ఆదే శించారు. గురుకుల పాఠశాలలను జిల్లా అధికారులు సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.మొదటి అంతస్తు లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీర బ్రహ్మచారి, జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ హాజరయ్యారు, వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ రంగానికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ అంత రాయం లేకుండా చర్యలు తీసు కోవాలని, విద్యుత్ వినియో గంపై అధికారులతో సమీ క్షిస్తూ అవసరమైన చర్యలు, రైతు భరోసా పథకం క్రింద అర్హులైన అందరికీ పథకం అందించే విధంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు చేపడుతున్నామని, రేషన్ కార్డుల కొరకు ప్రజా పాలనలో



వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలన ప్రక్రియ పూర్తి చేసి శాసనమండలి సభ్యుల ఎన్నికల ప్రవర్తన నియమావళి ముగిసిన వెంటనే అర్హులైన వారందరికీ అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా జిల్లాలోని మారుమూల ప్రాంతాల వరకు నీటిని అందించేందుకు అధికారుల సమన్వయంతో కార్యచరణ ప్రణాళిక ప్రకారం అన్ని చర్యలు చేపట్టాలని, సంబంధిత అధికారులకు సూచించారు,ఈ వీడియో కాన్ఫరెన్స్లో జెడ్పి సీఈవో పురుషోత్తం, ఎలక్ట్రిసిటీ ఎస్సిఈ నరేష్ కుమార్, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, డీఈవో విజయనిర్మల, డిపిఓ హరిప్రసాద్, నీటి పారుదల,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల ప్రచారం జోరు



టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా గాంధారి మండల కేంద్రంలో మంగళవారం నాడు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటర్లను ప్రచారం చేయడం జరిగింది..ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ఓటర్లకు వివరించడం జరిగింది..ఎమ్మెల్సీ అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోఆర్డీ నేషన్ కమిటీ సభ్యులు తాడ్వాయి సంతోష్, వజీర్ ముకుంద్ రావు, సీతాయిపల్లి శ్రీను, కుమ్మరి రాములు, సొసైటీ చైర్మన్ సాయికుమార్, మాజీ ఎంపీటీసీ కామెల్లి బాలరాజు, మాజీ సర్పంచ్ సంజీవు, సంగని బాబా, మదర్,నితిన్,గడ శంకర్,బషీర్, మమ్మాయి నర్సింలు, దేమే శ్యామ్,తేదీ తరులు పాల్గొన్నారు..

## తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

### ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ ఏ. శరత్

### కలెక్టర్ తో కలిసి అధికారులతో సమీక్ష

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

రానున్న వేసవి సీజన్ ను దృష్టిలో పెట్టుకుని తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తుగానే ప్రణాళికాబద్ధమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి, నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ ఏ.శరత్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ తాగునీటి సరఫరాకు అంతరాయం తలెత్తకుండా అంకితభావంతో పని చేయాలని, నీటి సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షించాలని హితవు పలికారు. మంగళవారం ఆయన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి జిల్లాలో మంచి నీటి సరఫరా పరిస్థితిపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. గత ఏడాది జిల్లాలో ఎక్కడ కూడా నీటి సమస్య తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించారని అధికారులను అభినందించారు. ఈ ఏడాది కూడా వేసవి సీజన్ ముగిసేంత వరకు అదే స్ఫూర్తితో పని చేయాలని దిశానిర్దేశం చేశారు. ఏదైనా నివాస ప్రాంతంలో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశాలు ఉన్నట్లు గమనించిన వెంటనే, ముందస్తుగానే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలన్నారు. బోరుబావుల మరమ్మతులు చేపట్టే మెకానిక్ కు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, బోరు చెడిపోయిందన్న సమాచారం అందిన వెంటనే గంటల వ్యవధిలోపు మరమ్మతులు పూర్తి చేయించి దాహార్తి సమస్య ఏర్పడకుండా సత్వరమే పనులు జరిపించాలన్నారు. తాగునీటి సరఫరాను మెరుగుపర్చేందుకు చేపడుతున్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలన్నారు. ఎక్కడైనా నీటి సమస్య ఏర్పడితే గ్రామ పంచాయతీలకు చెందిన ట్యాంకర్ల ద్వారా నీటిని అందించేలా ఏర్పాట్లు చేయాలని, అవసరమైతే పక్క జీ.పీకి చెందిన ట్యాంకర్ ను కూడా వినియోగించుకోవాలని సూచించారు.నీటి సరఫరా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు... కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ.., నీటి సరఫరాను నిరంతరం పర్యవేక్షించేలా గ్రామీణ నీటి సరఫరా విభాగం



అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. మండల ప్రత్యేక అధికారులు వారం వారం క్రమం తప్పకుండా మండలాల్లో పర్యటిస్తూ పర్యవేక్షణ జరిపేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ పట్టణాలతో పాటు ఆయా మండలాలకు తాగునీటిని అందించే జలాశయాల్లో సరిపడా నీటి నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఈ నేపథ్యంలో అన్ని మండలాల్లో ఎంపిడిఓలు, ఎంపిఓలతో కూడిన క్లస్టర్ బృందాలు నిరంతరం నీటి సరఫరాను పర్యవేక్షించేలా చూస్తామన్నారు. నీటి ఎద్దడి నెలకొనేందుకు అవకాశం ఉన్న ప్రాంతాలలో ప్రత్యామ్నాయ వనరుల ద్వారా నీటిని సరఫరా చేసేలా ప్రణాళికలు రూపొందిస్తామని జిల్లా ప్రత్యేక అధికారి దృష్టికి తెచ్చారు. జిల్లా వ్యాప్తంగా నీటి సరఫరా సజావుగానే జరుగుతోందని, వేసవి సీజన్లో ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే, తక్షణమే స్పందించి చర్యలు చేపట్టేవిధంగా అధికారులను, క్షేత్ర స్థాయిలో సిబ్బందిని అప్రమత్తంగా ఉంచుతామని అన్నారు. సమీక్షలో అదనపు కలెక్టర్ అంకిత్, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, మిషన్ భగీరథ, ఆర్.డబ్ల్యు.ఎస్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమణలను వెంటనే తొలగించాలి

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి





ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమణలను గుర్తించి, తక్షణమే వాటిని తొలగించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. సమీకృత రెసిడెన్షియల్ విద్యా సంస్థలు, వసతి గృహ సముదాయాల నిర్మాణాల కోసం ఆయా ప్రదేశాలలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించేందుకు గాను కలెక్టర్ మంగళవారం నిజామాబాద్ నగర శివారులోని నాగారం, గుండారం ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా గుండారం గ్రామంలోని ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించిన సందర్భంగా పలు ఆక్రమణలు కలెక్టర్ గమనించారు. వెంటనే వాటిని తొలగించాలని, ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురి కాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.పై రెండు ప్రదేశాలలోనూ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి అనువైన పరిస్థితులు, అనుకూల వాతావరణం తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. ఎంత విస్తీర్ణంలో స్థలం అందుబాటులో ఉంది,రాకపోకలకు అనువుగా రోడ్డు మార్గం అందుబాటులో ఉందా అని పరిశీలన జరిపారు.పరిసర ప్రాంతాలలో నెలకొని ఉన్న పరిస్థితుల గురించి అధ్యయనం చేశారు. సమగ్ర వివరాలతో ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, తహసీల్దార్ బాలరాజు, సంబంధిత అధికారులు ఉన్నారు.

## నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిల కబడ్డీ పోటీలను జయప్రదం చేయండి



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండల పరిధిలోని నేరడ గ్రామంలో మహా శివరాత్రి సందర్భంగా నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 26 27 28 న రెండు రాష్ట్ర స్థాయిల కబడ్డీ పోటీలను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు సందర్భంగా క్రీడా కారులు క్రీడా అభిమానులు ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ క్రీడలను విజయవంతం చేయాలని నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు దూసరి నేతాజీ ఒక ప్రకటనలో తెలిపారు.

## బద్రి వెంకటయ్య జ్ఞాపకార్థం పరీక్ష ప్యాడ్లు పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో క్యాతనపల్లి పంచాయతీ ఏకగ్రీవ సర్పంచ్ బద్రి వెంకటయ్య పటేల్ 38వ వర్ధంతిని పురస్కరించుకొని వారి మనవడు బద్రి సంతోష్ కుమార్ ఆద్వర్యంలో పట్టణ ఎస్ఐ జి రాజశేఖర్, మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు ల చేతుల మీదుగా పాఠశాల విద్యార్థినిలకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్యాతనపల్లి గ్రామపంచాయితీగా ఉన్నప్పుడు మొట్టమొదటి ఏకగ్రీవ గ్రామ సర్పంచ్ బద్రి వెంకటయ్య పటేల్ 1958 నుండి 1971 వరకు 13 సంవత్సరాలుగా విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. ఆయన జ్ఞాపకార్థం పదవ తరగతి విద్యార్థినీలకు పరీక్షలను దృష్టిలో ఉంచుకొని పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేయడం చాలా సంతోషకరమని తెలిపారు. విద్యార్థినులు చదువుపై దృష్టి సారించి, మంచి ఉత్తీర్ణత కనపరచి, ఇంకా మరెన్నో విజయాలు సాధించి, అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అమరవాది గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మట్కా నిర్వహకునికి రెండు రోజులు జైలు...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మట్కా నిర్వహిస్తున్న ఆచన్ పల్లికి చెందిన షేక్ గఫార్ పై కేసు నమోదు చేసి మంగళవారం సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ శేష తల్పసాయి ముందు హాజరుపరచగా రెండు రోజులు జైలు శిక్ష విధించినట్లు పట్టణ సిఐ వెంకటనారాయణ తెలిపారు.

## ఈటెల రాజేంద్రను కలిసిన బిజెపి అధ్యక్షులు కొండా గోపి



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేంద్రను ఎమ్మెల్సీ ఎలక్షన్ పర్యటనలో భాగంగా శ్రీ శ్రీ హొటల్లో జరిగినటువంటి ప్రెస్ మీట్ లో మర్యాదపూర్వకంగా కలిసిన చింతకాని మండల బిజెపి అధ్యక్షులు కొండా గోపి .

## ఆహార కల్తీ పై అంగన్వాడి కేంద్రాల్లో చైతన్య సదస్సు..

### అవగాహన కల్పించిన వినియోదారుల కమిటీ...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని గోసం బస్తీ లో గల అంగన్వాడీ కేంద్రాల్లో ఆహార కల్తీ, అయోడిన్ ఉప్పులో ప్లాస్టిక్ అంశము పై చైతన్య సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి మాట్లాడుతూ..ఆహార కల్తీ మహమ్మారి రోజు రోజుకు విజృంభిస్తున్న క్రమంలో వినియోగదారులుగా అందరూ చైతన్య వంతులు కావాలని అన్నారు. ఉప్పు, పప్పులు, వంటనూనెలు మొదలుకొని వివిధ రకాల అయోడిన్ ఉప్పు ప్లాస్టిక్ సంచుల్లో అమ్మకం జరుగుతున్నందున మైక్రో ప్లాస్టిక్ కడుపులోకి చేరి క్యాన్సర్ బారిన పడుతున్నారని తెలిపారు. ప్లాస్టిక్ ప్యాకింగ్ వలన అయోడిన్ ఉప్పు లక్ష్యం వృధా అవుతుందని కాబట్టి పలు రకాల ఉప్పు తయారీ దారులు ప్లాస్టిక్ కవర్ లలో ప్యాకింగ్ చేయరాదని తెలిపారు. ఆహార భద్రతా ప్రమాణాల చట్టం 2013 నిబంధనల ప్రకారం ఆహార పదార్థాలను ఒక వేళ ప్యాకింగ్ లో చేస్తే, ఆ ప్లాస్టిక్ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రమాణాలు ప్యాకింగ్ పై ముద్రించాలని తెలిపారు. కాని వివిధ రకాల అయోడిన్ ఉప్పు తయారీ సంస్థలు నాసిరకం ప్లాస్టిక్ కవర్ లలో ఉప్పు ప్యాకింగ్ చేసి, చిన్న పిల్లలతో సహా అందరికీ క్యాన్సర్ రావడానికి కారణం అవుతున్నారని సాంబరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పెందోట అనిల్ కుమార్, ఉపాధ్యక్షుడు వి.యన్.వర్మ, ప్రధాన కార్యదర్శి సందు ప్రవీణ్, బోధన్ అధ్యక్ష,కార్యదర్శులు



మరోజు సుధాకర్ చారి,సల్లుర్వార్ అశోక్ చారి,రూరల్ ఇంచార్జీ కార్యదర్శులు యాటకర్ల దేవేష్,గైని రత్నాకర్, మహాదేవుని శ్రీనివాస్,అంగన్వాడీ సీడీపీఓ జానకి,సూపర్వైజర్ రాధికా, అంగన్వాడి టీచర్ సరోజ , అంగన్వాడి వెల్పర్స్, విద్యార్థిని విద్యార్థులు బాలింతలు ,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం, 19-02-2025



# రైతుల గోడు పట్టదా రేవంత్ రెడ్డి..?

- సాగుకు నీళ్లు లేక పంటలు ఎండుతున్నాయి
- కాంగ్రెస్ పార్టీకి రైతుల ఉసురు తగులుతుంది
- మేడిగడ్డ ప్రాజెక్టును వినియోగంలో తేవాలి
- ప్రభుత్వానికి జల విధానం లేదా..?
- మహిళల ఏమీ చేయని కాంగ్రెస్ ప్రభుత్వం
- గందరగోళం.కాకిలెక్కలతో కాలం వెల్లదీస్తున్న సీఎం రేవంత్ రెడ్డి
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజం



టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

ప్రభుత్వం సాగునీళ్లు ఇవ్వక రాష్ట్రంలో పంటలు ఎండుతున్నాయని, అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతుల గోడు పట్టడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. పంటలు ఎండి రైతులు ఆందోళన చెందుతుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఇంకా మాటలు చెబుతూ మభ్యపెడుతోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీకి రైతుల ఉసురు తలుగుతుందని శపించారు. తెలంగాణకు నీళ్లు మలపాలన్న సోయి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేదని, రాజకీయ కక్షతో మేడిగడ్డను వాడుకోక తెలంగాణను ఎండబెడుతున్నారని మండిపడ్డారు. మంగళవారం పెద్దగట్టు లింగమంతుల స్వామివారి జాతరలో ఎమ్మెల్సీ కవిత పాల్గొని చౌడమ్మ తల్లికి బోనం సమర్పించారు. లింగమంతుల స్వామి వారిని దర్శించుకున్న అనంతరం సూర్యాపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ... ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 199 టీఎంసీలతో బనకచర్లలో ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టిందని, అనుమతుల కోసం ఆ రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు ప్రయత్నాలు చేస్తున్నారని, కానీ మన ముఖ్యమంత్రి మాత్రం కనీసం నాగార్జున సాగర్ ను కూడా మన ఆధీనంలోకి తీసుకురాలేకపోయారని విమర్శించారు. కాళేశ్వరం ద్వారా సూర్యాపేట జిల్లాలో కేసీఆర్ గోదావరి జలాలను పారించారని, కృష్ణా పరివాహక ప్రాంతంలోనూ గోదావరి నుంచి నీళ్లు ఇచ్చిన ఘనత కేసీఆర్ దని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో కోదాడ నియోజకవర్గానికి కాళేశ్వరం ద్వారా లక్షా 22 వేల ఎకరాలకు నీళ్లు అందించారని వివరించారు. ఇప్పుడు నీళ్లు ఎందుకు తేవడం లేదని ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ప్రశ్నించారు. ఇప్పుడు నీళ్లు ఎందుకు తేవడం లేదో చెప్పాలని మంత్రి ఉత్తమ్ కు సవాలు విసిరారు. రాజకీయ కక్షతోనే మేడిగడ్డ ప్రాజెక్టును వినియోగించడం లేదని ఇంజనీర్లు చెబుతున్నారని చెప్పారు. మరో 40 రోజుల పాటు నీళ్లు ఇస్తేనే పంటలు చేతికొచ్చే అవకాశం ఉంటుందని, అయినా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నీళ్లు ఇవ్వడం లేదని ఎండగట్టారు. పోయిన ఏడు నీళ్లు ఇవ్వక సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో 4 లక్షల ఎకరాల్లో పంట ఎండిపోయిందని, నీళ్లు ఇస్తామని చెప్పి ప్రభుత్వం ఇవ్వకపోవడం వల్లనే అప్పుడు పంటలు ఎండిపోయాయని తెలిపారు. ఈ మొత్తం వ్యవహారానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లాలో పంటలు ఎండిపోతున్నాయంటే ఆ పాపం, ఉసురు మంత్రి ఉత్తమ్ కు తగులుతుందని స్పష్టం చేశారు. జిల్లా మంత్రియే కాకుండా సాగునీటి శాఖ మంత్రిగా ఉండి ఈ ప్రాంతానికి నీళ్లు ఇవ్వని మంత్రి ఉన్నా ఒకటే లేకున్నా ఒకటేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజంతా కేసీఆర్ ను తిట్టుకుంటూ తిరిగితే కాంగ్రెస్ నాయకులకు ఒరిగేదేమీ లేదని, ప్రజల కోసం పని చేయాలని కాంగ్రెస్ నాయకులకు హితవు పలికారు. కేసీఆర్ ప్రజల పట్ల, రాష్ట్రం పట్ల ప్రేమతో పరిపాలించారని, కానీ రేవంత్ రెడ్డి మాత్రం ఏ ఒక్క అంశంపై ఆలోచన చేయకుండా పాలిస్తున్నారని చెప్పారు. 14 నెలల్లో 30 సార్లు రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లారు. ఎవరు ఏమనుకున్నా ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ పెద్దల కాళ్లు పట్టుకుంటా అన్నట్లుగా సీఎం వ్యవహరిస్తున్నారన్నారు. మహిళలకు ఒక్క కార్యక్రమాన్ని కూడా చేయని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అంశాలపై ముఖ్యమంత్రి కనీసం ఒక సమీక్ష చేయలేదని, మహిళలకు ప్రభుత్వం ఏమి చేయలేదని, ఏం చేశారో చెప్పడానికి ప్రభుత్వ పెద్దలు చర్చకు రావాలని సవాలు చేశారు. కేసీఆర్ హయాంలో మహిళలకు పెద్దపీట వేశామని, మహిళా అభివృద్ధి, సంక్షేమం కోసం కేసీఆర్ ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో మహిళలపై నేరాలు చేయాలంటే వెన్నులో వణుకుపుట్టేదని, కానీ ఇప్పుడు రాష్ట్రంలో మహిళలకు భద్రత లేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు రాష్ట్రంలో మతకల్లోలం లేని ప్రాంతమే లేదని, కాంగ్రెస్ పార్టీ పాలనలో శాంతి భద్రతల సన్నగిల్లాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు ఏ వర్గానికి కాంగ్రెస్ చేసిందేమీ లేదని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ కోసం కేసీఆర్ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపారని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎస్సీ, బీసీల జనాభాను తక్కువ చేసి చూపిస్తున్నదని ఎత్తిచూపారు. గందరగోళం.. కాకిలెక్కలతో సీఎం రేవంత్ రెడ్డి కాలం వెల్లదీస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ గల్లా పట్టుకొని అడిగితే రైతు రుణమాఫీని ప్రభుత్వం ప్రకటించిందని, కానీ ఎవరికీ సంపూర్ణంగా రుణ మాఫీ కాలేదని చెప్పారు. రైతుభరోసా ఒక్కో గ్రామంలో సగం మంది రైతులకు కూడా రాలేదని అన్నారు. రైతులను కూడా మోసం చేస్తూ రేవంత్ రెడ్డి పైశాచికానందం పొందుతున్నారని విరుచుకుపడ్డారు.

## నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

లేని పక్షంలో భౌతిక దాడులకు దిగుతాం

ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే అడ్మిషన్లు నిర్వహిస్తున్న కార్పొరేట్, ప్రైవేట్ జూనియర్ కాలేజీల పై అధికారులు చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ విషయంలో స్పందించకపోతే ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం భౌతిక దాడులకు దిగుతామని ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రఘురాం అన్నారు. అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రఘురాం నాయక్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ ప్రవేట్ జూనియర్ కాలేజీలో విద్యా సంవత్సరం పూర్తికాకముందే అడ్మిషన్ల పేరుతో విద్యార్థులు తల్లిదండ్రులకు, విద్యార్థులకు ఫోన్ చేసి ఇబ్బంది పెడుతున్న పరిస్థితి ఉందన్నారు. దాంతో 2025 - 2026 సంవత్సరం అడ్మిషన్ కు సంబంధించిన ఆఫర్ల పేరుతో వేల కొద్ది రూపాయలు దండుకుంటూ అడ్మిషన్లు నిర్వహిస్తున్నదని దీని ద్వారా పరీక్షల సమయం కావడంతో విద్యార్థులు ఇబ్బందులు పడతారని వెంటనే స్పందించి అడ్మిషన్ నిర్వహిస్తున్న కార్పొరేట్, ప్రైవేటు జూనియర్ కాలేజీ విద్యా సంస్థల పై చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ఈ విషయం పైన స్పందించని పక్షంలో మాత్రం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా అడ్మిషన్ నిర్వహిస్తున్న కార్పొరేట్, ప్రవేట్ జూనియర్ కాలేజ్ విద్యాసంస్థల పైన భౌతిక దాడులకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమాలో ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షురాలు అంజలి, నాయకులు సుభోద్, కుశాల్, రాజు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## రోడ్డుపై కేజీవిల్ ట్రాక్టర్లు నడవకుండా రైతులు చూడాలి : ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



టైమ్స్ ఆప్ వార్త - ఎడపల్లి

రోడ్డుపై కేజీవిల్ ట్రాక్టర్లు నడపకుండా రైతులు చూడాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన నిజామాబాద్ నుండి బోధన్ వెళుతున్న క్రమంలో ఎడపల్లిలో రైతులను కలిసి ఆయన మాట్లాడుతూ... వరి పంట పొలాలు ఏదశలో ఉన్నాయని రైతులను అడిగి తెలుసుకున్నారు. త్వరలో తమ ప్రభుత్వం రేషన్ డీలర్ దుకాణాల ద్వారా సన్నబియ్యం ఇచ్చేందుకు సుముఖంగా ఉందన్నారు.ఎడపల్లి రెవెన్యూ శివార్ తో పాటు ఇబ్రహీంపూర్, శివార్లలో రైతులకు అధికంగా పంట పొలాలు ఉన్నందున పంట పొలాలకు వెళ్లేందుకు మెటల్ రోడ్ల నిర్మాణ పనులు చేయించేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తమ ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందన్నారు.నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని ఇబ్రహీంపూర్ శివారు నుండి ఏరాజ్ పల్లి గ్రామం వరకు లక్షల రూపాయలతో తారు రోడ్డు వేయించినందున ఎడపల్లి గ్రామ ఇబ్రహీంపూర్ శివారు రైతులు పంట పొలాలు అక్కడే ఉన్నందున పంట పొలాల సమయంలో తారు రోడ్డుపై కేజీవీల్ ట్రాక్టర్లను నడపకుండా చూడాలని,వరినాట్ల సమయంలో ట్రాక్టర్లు డ్రమ్ములు కోడుతున్న నేపథ్యంలో రోడ్లపై కేజీవిల్ ట్రాక్టర్లకు పట్టీలను తప్పనిసరిగా డ్రైవర్ వాడాలని అప్పుడే రోడ్లు బాగుంటాయని ఎమ్మెల్యే సూచించారు.రోడ్లను కాపాడుకోవాల్సిన బాధ్యత రైతుల పైన ఉందని బోధన్ నియోజకవర్గ శాసనసభ్యులు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి అన్నారు. త్రాగు, సాగునీటికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు సంబంధిత శాఖల అధికారులను అప్రమత్తం చేస్తున్నామని గుర్తు చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల అభివృద్ధికి పాటుపడే నాయకులను గెలిపించుకోవాలన్నారు. ప్రజలు, ఓటర్లు ఎలాంటి డబ్బులకు ఆశపడకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం పనిచేసే నాయకుల గెలుపు కోసం పని చేయాలన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి,ఉర్దూ అకాడమీ రాష్ట్ర అధ్యక్షులు తాహెర్ బిన్ హుందాన్,మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్, బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొబ్బిలి శ్రీనివాస్,రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ శంకర్ నాయుడు,యువజన కాంగ్రెస్ నాయకులు ఐరేండ్ల నవీన్,నాయకులు దల్లా సురేష్, రైతులు, చిట్టపు హన్మాండ్లు,బోప్పపురం అబ్బులు,హబీబ్, కరోళ్ల గంగారాం,తదితరులున్నారు.

## యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడితో సమావేశమైన నయీం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



హైదరాబాద్ సోనియమ్మ కుటీరంలో నిర్వహిస్తున్న యువజన కాంగ్రెస్ మూడు రోజుల శిక్షణ క్యాంపులో రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ తో చెన్నూరు నియోజక వర్గం అధ్యక్షుడు మంగళవారం సమావేశమయ్యారు. గత మూడు రోజులుగా శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తుండగా, ఈ కార్యక్రమానికి యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి అధ్యక్షత వహిస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలో యువజన కాంగ్రెస్ బలోపేతంపై ప్రత్యేకంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు చర్చించి, రాబోయే సంస్థ ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యం కల్పించాలని కోరడం జరిగిందన్నారు.

# ఇందూరు గడ్డ..కాషాయానికి అడ్డా

- ఢిల్లీ ఎన్నికల ఫలితాల అనంతరం రాజకీయాల్లో మార్పులు
- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా
- ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రత్యేక వ్యూహరచన



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఇందూరు గడ్డ... కాషాయానికి అడ్డా అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్త అన్నారు. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సంధర్భంగా నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ మండల అధ్యక్షులతో, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ.., ఇందూరు జిల్లా అంటే కాషాయానికి అడ్డా అని, ఈ మధ్య జరిగిన ఢిల్లీ ఎన్నికల ఫలితాల తర్వాత రాజకీయాల్లో చాలా రకాల మార్పులు వచ్చాయని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అబద్ధపు 6 గ్యారంటీలు, 420 హామీలతో ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తా అన్న నిరుద్యోగ భృతి రూ.3వేలు, 1 లక్ష ఉద్యోగాలు ఇవ్వకపోగా ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అదనంగా ఇచ్చిన హామీలో భాగంగా నిరుద్యోగ భృతిని రూ.3వేల నుంచి రూ.4 వేలకు పెంచుతామని, 1 లక్ష ఉద్యోగాలను 2 లక్షలకు పెంచి ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఎలాంటి కార్యాచరణ చేయలేదని మండిపడ్డారు. చదువుకునే విద్యార్థులకు ఫీ రియంబర్స్మెంట్ కూడా అమలు కాక విద్యార్థులు చాలా అవస్థలు పడుతున్నారని, 317 జీవో విషయంలో ప్రభుత్వ ఉద్యోగులు విసిగిపోయారని, ఇలా పలు రకాల సమస్యలు ఉన్నాయన్నారు. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని ప్రశ్నించే గొంతుకలై సమస్యల విషయంలో ప్రభుత్వాన్ని నిలదీయడానికి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డిని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్ వి ఎస్ ఎస్. ప్రభాకర్, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్, బిజెపి రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, బిజెపి నిజామాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు నాగొల్ల లక్ష్మీ నారాయణ, బిజెపి నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ మండల అధ్యక్షులు, జిల్లా ఇతర ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీర్కూరు మండల కేంద్రంలో టీచర్స్ ఎమ్మెల్సీ పట్టభద్రులు ఎన్నికల ప్రచారం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా బీర్కుర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బిజెపి కార్యకర్తల సమావేశం పాల్గొన్న కామారెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర పార్టీ ఏర్పాటు చేసిన పట్టాబాద్రులా ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్న మైల్ అంజి రెడ్డి కి, ఎమ్మెల్ సి లు అభ్యర్థి మాల్క కొమరయ్య కి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అయన బిజెపి కార్యకర్తల సమావేశం లో మాట్లాడారు. దేశం నరేంద్ర మోడీ సారధ్యం లో దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందని, తెలంగాణ రాష్ట్రం లో కూడా ఇద్దరు ఎమ్మెల్సీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిచూకుంటే రాష్ట్రం లో అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు , మండల అధ్యక్షులు నాగేళ్ల సాయి కిరణ్, బాన్సువాడ అసెంబ్లీ కన్వీనర్ గూడుగుట్లా శ్రీనివాస్, ఎమ్మెల్సీ ఉపాధ్యాయుల బాన్సువాడ ఇంచార్జీ, మోహన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి, యోగేష్, బిజెపి సీనియర్ నాయకులు నూకల రాము, సాయి బాబా, సాయిలు, కార్యకర్తలు వడ్ల బస్వరాజు, బీర్ గోండ, ప్రణయ, హన్మండ్లు, ఉప్పు శ్రీనివాస్, నగేష్, రాజు, శ్రావన్, గజేందర్, తదితరులు, పాల్గొన్నారు.

## బోర్లంలో కాంగ్రెస్ కార్యకర్తల ముఖ్య సమావేశం




టైమ్స్ ఆఫ్ వార్త- బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామంలో కాంగ్రెస్ మండల నాయకులు బి .మోహన్ నాయక్, శ్రావణ్కుమార్ ,రాజేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం బాన్స్ వాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆగ్రో ఇంద్రాస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు ఆదేశానుసరం బోర్లం గ్రామ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది .పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కోసం కార్యకర్తలు పనిచేయాలని బి .మోహన్ నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలోమాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నేర్రె నర్సింలు, పార్టీ మాజీ అధ్యక్షులు గోపన్ పల్లి సాయిలు, బోర్లం రెడ్డి సంగం అధ్యక్షులు పట్లోళ్ల పర్వం రెడ్డి, నాయకులు సయ్యద్ జలీల్, మన్నె చిన్న సాయిలు ,కాపర్తి భరత్ ,సయ్యద్ మెహరాజ్, తదితరులు, పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
19-02-2025


# తాగు, సాగునీరు, విద్యుత్ సరఫరాను నిరంతరం పర్యవేక్షించాలి






- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి దిశానిర్దేశం
- త్రాగునీటి సమస్య పరిష్కారానికి ప్రజలు టోల్ ఫ్రీ నెంబర్ 18005994007కు ఫిర్యాదు చేయాలి
- విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు వస్తే 1912కు ఫిర్యాదు చేయాలి

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్**

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఎక్కడ కూడా తాగునీరు, సాగునీరు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ. శాంతి కుమారి సూచించారు. ఎక్కడైనా సమస్య ఉత్పన్నమైతే, సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ మంచినీటి సరఫరాలో ప్రజలకు ఇబ్బందులు రాకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. మంగళవారం హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి వేసవిలో తాగునీటి సరఫరా ప్రణాళిక, రబీ పంటలకు సాగు జలాలు, సేద్యపు రంగంతో పాటు గృహ, పారిశ్రామిక రంగాలకు నిరంతర విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రేషన్ కార్డుల దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుంచి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పి సీ.ఈ.ఓ సాయాగౌడ్, ఇతర అధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ.., వేసవికాలం సమీపిస్తున్న దృష్ట్యా తాగునీటి సరఫరాను అనునిత్యం నిశితంగా పర్యవేక్షించాలని, ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలన్నారు. జలాశయాలలో నీటి నిల్వలు అందుబాటులో ఉన్నందున వేసవిలో నీటి ఎద్దడి నెలకొనకుండా, లీకేజీలకు తావులేకుండా మంచినీటి సరఫరా వ్యవస్థను పటిష్టపర్చాలని సూచించారు. తాగునీటి సరఫరాకు సంబంధించిన సమస్యల పరిష్కారానికై కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, టోల్ ఫ్రీ నెంబర్ 18005994007 ద్వారా కూడా ప్రజలు తాగునీటి సమస్య గురించి ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. క్షేత్ర స్థాయిలో ఏర్పడే ఇబ్బందులను పరిష్కరించేందుకు అవసరమైన బృందాలను ఏర్పాటు చేయాలని, తాగునీటి సరఫరాకు సంబంధించి క్షేత్రస్థాయి నుంచి క్రమం తప్పకుండా సమాచారం సేకరించాలని కలెక్టర్లకు సూచించారు. అన్ని పట్టణాలు, గ్రామీణ ప్రాంతాలకు మిషన్ భగీరథ జలాలను సరఫరా చేసేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని, స్థానికంగా అందుబాటులో ఉన్న జల వనరులను వేసవి సీజన్ చివరలో వినియోగించుకునేందుకు వీలుంటుందని అన్నారు. పట్టణాలలో ఏర్పడిన నూతన కాలనీలు, చివరి ఆవాస ప్రాంతాలలో తాగునీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని, ఇబ్బందులు ఉన్న ప్రాంతాలకు ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా కోసం ప్రణాళికలు రూపొందించుకోవాలని తెలిపారు. అదేవిధంగా రబీ పంటలు చేతికందే వరకు సాగు నీటి వసతి కల్పించేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. తెలంగాణ వరప్రదాయిని శ్రీరాంసాగర్ సాగర్ ప్రాజెక్టు ద్వారా ఆయా జిల్లాలలోని నిర్దేశిత ఆయకట్టుకు ఇప్పటివరకు ఎన్ని తడులు నీటిని అందించారు, ఇంకా ఎన్ని తడులు అందిస్తారని వివరాలను అడిగి తెలుసుకున్నారు. సాగునీటి అక్రమ వినియోగాన్ని నిలువరించేందుకు వీలుగా పోలీసు, రెవెన్యూ అధికారులతో సమన్వయము పెంపొందించుకుని కాల్వల వెంబడి నిఘా ఉంచాలని, తద్వారా చివరి ఆయకట్టు వరకు సాగు జలాలు అందేలా కృషి చేయాలన్నారు. సాగు, తాగునీటి పథకాలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రానున్న మార్చి, ఏప్రిల్, మే మాసాలలో విద్యుత్ వినియోగం పెరిగే అవకాశాలు ఉన్నందున ముందస్తుగానే ప్రణాళికలు రూపొందించుకుని వ్యవసాయానికి, గృహావసరాలకు, పరిశ్రమలకు కోతలు లేకుండా నాణ్యమైన కరెంటు సరఫరా చేయాలని సూచించారు. రాష్ట్ర అవసరాలకు సరిపడా విద్యుత్ ఉత్పాదకత ఉన్నందున, సరఫరా లోపాలను సవరించుకుని ఆయా రంగాలకు కోతలు లేకుండా విద్యుత్ సరఫరా జరిగేలా చూడాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. కాగా, సాగుకు యోగ్యమైన వ్యవసాయ భూమి కలిగి పంటలు పండిస్తున్న ప్రతి రైతుకు రైతు భరోసా కింద ఆర్థిక తోడ్పాటును అందించేందుకు చొరవ చూపాలన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజాపాలన గ్రామ సభలు, ఇతరత్రా మార్గాల ద్వారా వచ్చిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను సత్వరమే పూర్తిచేసి, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ అయ్యేలా వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయించాలని సూచించారు. ప్రభుత్వ గురుకుల పాఠశాలలను క్రమం తప్పకుండా సందర్శిస్తూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, పక్కాగా మెనూ అమలయ్యేలా పర్యవేక్షణ జరపాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత పై అవగాహన




**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని న్యాల్కల్ రోడ్డులో గల నలంద పాఠశాలలో పిల్లల వైద్యుల సంఘం, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రోడ్డు భద్రత సంబంధించిన క్యూఆర్ కోడ్ పోస్టల్ ఆవిష్కరించి విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీశైలం మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా ప్రయాణించడం డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం, సీట్ బెల్ట్ ఉపయోగించకపోవడం, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తున్నాయని వారన్నారు. ఈ విషయంలో విద్యార్థులు తమ తల్లిదండ్రులతో పాటు ఇతరులకు కూడా చెప్పాలని విద్యార్థులకు సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని ప్రమాదాల నివారణకు కృషి చేయాలని తెలిపారు. రోడ్లకు ఇరువైపులా ఏర్పాటుచేసిన సైనింగ్ బోర్డ్స్ సూచనలు సలహాలు పాటిస్తూ సేఫ్టీగా డ్రైవింగ్ చేసి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. కారు నడిపేటప్పుడు సీటు బెల్టు ధరించాలని సూచించారు. వాహనదారులలో మార్పు వచ్చినప్పుడు మాత్రమే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. రోజురోజుకు వాహనాల రద్దీ పెరుగుతుందని దాన్ని దృష్టిలో ఉంచుకొని సేఫ్టీ సెక్యూరిటీగా డ్రైవింగ్ చేయాలని సూచించారు. రాంగ్ రూట్లో ఎట్టి పరిస్థితుల్లో వాహనం నడపవద్దని తెలిపారు. తోట రాజశేఖర్ ఏ డి ఈ ఎలక్ట్రిసిటీ మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాల నుండి ఎలా రక్షించుకుందాం భద్రత సూచనలు పాటిద్దాం ఇంటి వరండాలో కాంపౌండ్ వాళ్ళు ఎలక్ట్రిక్ హౌస్ వైరింగ్ దండాలుగా వాడొద్దని, గాలిపటాలు విద్యుత్ తీగల కు చుట్టుకున్నచో వాటిని తీసే ప్రయత్నం చేయొద్దని, ఇది ప్రమాదకరం, కరెంట్ షాక్ ఇచ్చిన వారిని మనం ఆత్రుతతో వెళ్లి ముట్టుకోవద్దు మనకూ షాక్ తలుగుతుంది కాబట్టి విద్యార్థులు మీ తల్లిదండ్రులకు మీరు ఈ భద్రత సూచనలు పాటించాలని ఎలాంటి విద్యుత్తు అవసరాలకు టోల్ ఫ్రీ నంబర్ 1912 ఫోన్ చేయండి సత్వర పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఆంజనేయులు, రాష్ట్ర కార్య వర్గ సభ్యులు తోట రాజశేఖర్ కోశాధికారి కరిపే రవీందర్, నలంద పాఠశాల చైర్మన్, రెడ్ క్రాస్ నిజామాబాద్ డివిజన్ వైస్ చైర్మన్ మురళి కృష్ణ, డైరెక్టర్ ఇంగు నేహా, ప్రిన్సిపల్ తనుజ, కార్యదర్శి శ్రీకాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

## సన్నాహక సమావేశాన్ని సక్సెస్ చేయాలి



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

పట్టణంలో బుధవారం జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాక సమావేశానికి మంత్రి జూపల్లి కృష్ణారావు, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ రానున్నట్లు ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడారు. కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో శంకర్, రఘు, రాములు, ప్రకాష్, పాల్గొన్నారు.


## పాఠశాలలో శుభ్రత పాటించాలి



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

పాఠశాలలో శుభ్రత పాటించాలి భోజనం తయారు చేసేటప్పుడు శుభ్రత పాటించాలని సబ్ కలెక్టర్ కిరణ్మయి సూచించారు. పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థినిలతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం వెంకటేశం, తదితరులు, పాల్గొన్నారు.

# ఆడపిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి...






**బోధన్ ఐసిడిఎస్ సిడిపిఓ పద్మ**

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

ఆడపిల్లలను తక్కువ చేసి చూడకూడదని మగపిల్లలతో వారిని తల్లిదండ్రులు సమానంగా భావించి ఆడపిల్లల చదువు పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని ఐసిడిఎస్ బోధన్ సీడిపిఓ పద్మ అన్నారు. ఎడపల్లి మండలం జన్కంపేట్ ఉన్నత పాఠశాలలో మంగళవారం బేటి బచావో బేటి పడావో అనే కార్యక్రమాన్ని ఐసిడిఎస్ బోధన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సీడీపిఓ పద్మ మాట్లాడుతూ...బాలికల చదువు పట్ల, తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. చాలామంది తల్లిదండ్రులు ఆడపిల్లలను ఇంటికి పరిమితం చేస్తూ మగపిల్లలకు ప్రోత్సహించడం సరికాదన్నారు. సమాజంలో ఆడ మగ సమానమని ఆమె గుర్తు చేశారు. ఏఎస్ఐ ఇలియాస్ మాట్లాడుతూ. సైబర్ నేరాలు జరుగుతున్న నేపథ్యంలో, నేటియువతతో పాటు పాఠశాల బాలబాలికలు అప్రమత్తంగా ఉండాలన్నారు. 9,10వ తరగతి చదువుతున్న బాల బాలికలకు స్మార్ట్ ఫోన్ చరవాణి తల్లిదండ్రులు ఇవ్వకూడదన్నారు. ఆన్లైన్ గేములు ఫోన్లో ఆడకూడదని ఆయన గుర్తు చేశారు. పాఠశాలకు వచ్చే బాల బాలికలు ఉపాధ్యాయులు చెప్పిన బోధన అంశాలను చక్కగా విని శ్రద్ధగా చదువుకోవాలని కోరారు. అంతకు ముందుగా ఉన్నత పాఠశాల నుండి గాంధీ చౌక్ వరకు భేటీ బచావో బేటి అంశంపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సీడిపిఓ పద్మ, మండల్ ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయరాణి, హెడ్మాస్టర్ జోన్స్, ఏఎస్ఐ ఇలియాస్, మహిళా సాధికారిక డిస్టిక్ కోఆర్డినేటర్ స్వప్న, ఐసిపిఎస్ సాయిలు, కానిస్టేబుల్స్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో అనాధ వృద్ధురాలు మృతి



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లో గత సంవత్సరం మతి స్థిమితం లేకుండా కనిపించిన వృద్ధురాలు అనారోగ్యంతో మంగళవారం మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందిందని పట్టణ ఎస్ఐ ఎస్ రాజ శేఖర్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. గత సంవత్సరం డిసెంబర్ 9, 2024న పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లో మతి స్థిమితం లేకుండా కనిపించిన వృద్ధురాలని పెట్రోలింగ్ లో గమనించిన పట్టణ అదనపు ఎస్ఐ శ్రీనివాస్ పోలీస్ సిబ్బందితో కలిసి ఆమె వివరాలు తెలుసుకోవడానికి ప్రయత్నించినప్పటికీ, ఆమెకు సంబంధించిన ఎటువంటి సమాచారం లభించలేదన్నారు. పట్టణానికి చెందిన అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో మంచిర్యాల లోని కల్వరి యువశక్తి అనాధ వృద్ధుల, మానసిక వికలాంగుల ఆశ్రమంలో ఆమెను చేర్పించగా, వృద్ధురాలి ఆరోగ్యం బాగా లేకపోవడంతో గత నెల జనవరి 23, 2025న ఆమెను మంచిర్యాల లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి, చికిత్స అందిస్తుండగా మంగళవారం ఆమె చికిత్స పొందుతూ మరణించారు. ప్రస్తుతం వృద్ధురాలు మృతదేహం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురి నందు ఉన్నదన్నారు. ఫోటోలో ఉన్న వృద్ధురాలి గురించి ఏమైనా సమాచారం తెలిస్తే పట్టణ ఎస్ఐ సెల్ నెంబర్ 8712656570కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## రైతులంతా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**చెన్నూరు ఏడిఏ బానోత్ ప్రసాద్**



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వివిధ పథకాలపై రైతులందరికీ అవగాహన ఉండాలని, విధివిధానాలు తెలుసుకోవాలని, తద్వారా పథకాల వినియోగం జరిగి లబ్ది చేకూరుతుందని చెన్నూరు సహాయ వ్యవసాయ సంచాలకులు(ఏడిఏ) బానోత్ ప్రసాద్ తెలిపారు. మండలం సారంగపల్లి గ్రామంలో రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆయన ఉద్యానవన అధికారి కళ్యాణి, వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఫీల్డ్ అధికారి రాజేష్ లతో కలిసి హాజరైనారు. ఈ సందర్భంగా ఏడీఏ బానోత్ ప్రసాద్ మాట్లాడుతూ, ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన,నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ వంటి పథకాలపై రైతులకు వివరించారు. ఉద్యానవన అధికారి కళ్యాణి,ఆయిల్ పామ్ సాగు,సబ్సిడీ వివరాలు,సూక్ష్మ సేద్య పరికారాలపై సబ్సిడీ,పందిరి కూరగాయల సాగు,ఆయిల్ ఫాంలో అంతర పంటగా కొకోవా సాగు,తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన,ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, ఎస్బీఐ జనరల్ ఇన్సూరెన్స్ వంటి పథకాలపై తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఫీల్డ్ అధికారి రాజేష్ రైతులకు అవగాహన కల్పించారు.వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి, వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలైన,పశు సంవర్ధక శాఖ,ఉద్యానవన శాఖ,మత్స్య శాఖ, పట్టు పురుగుల పెంపకం,తేనెటీగల పెంపకం వంటి అంశాలపై రైతులకు కావలసిన సమాచారం కోసం సంబంధిత శాఖల అధికారులతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడానికి వ్యవసాయ శాఖ తోడ్పడుతుందని తెలిపారు. ఈసమావేశంలో పంచాయతి కార్యదర్శి సవ్య,రైతులు కమల మనోహర్,ఫిరోజ్,రాయమల్లు,ఆసంపెల్లి రాజయ్య, ఖలీమ్,గౌస్,ముజఫర్,మహేందర్ రెడ్డి,మహిపాల్ రెడ్డి,కారోబార్ మధులు పాల్గొన్నారు.

## బైకు దొంగల అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు

**-నాలుగు బైకులు స్వాధీనం**

**టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్**



బైకు చోరీలకు పాల్పడుతున్న ముగ్గురుని అరెస్ట్ చేసి రిమాండ్ పంపినట్టు సిఐ సంపత్ కుమార్, ఎస్సై అంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 11 న జంగంపల్లి గ్రామంలో తుమ్మల శివకుమార్ ఇంటి వద్ద పార్కు చేసి ఉన్న హీరో స్మార్ట్ బైక్ ను అపహరించారు. ఈ కేసు విచారణలో మంగళవారం కామారెడ్డి కి చెందిన ఇద్దరు అన్నదమ్ములు షేక్ తోఫిక్, షేక్ అఫ్రోజ్ లను బిక్కనూర్ టోల్ ప్లాజా వద్ద అనుమానంగా తిరుగుతూ ఉండగా పట్టుకొని విచారించగా వారు తాము బిక్కనూర్ మండలం జంగంపల్లి గ్రామంలో, కామారెడ్డి పట్టణంలో సైలాని బాబా కాలనీలో,మరొక హొండా యాక్టివా స్కూటర్ ను దొంగిలించి నట్లుగా నేరాన్ని ఒప్పుకున్నారు. వారి నుండి రెండు నేరాలకు సంబంధించిన హీరో స్మార్ట్ బైక్,హొండా యాక్టీవ్ స్కూటీ రెండింటిని సీజ్ చేశారు. అదే విధంగా ఈనెల 14న బిక్నూర్ మండల కేంద్రంలో బండి సిద్ధగిరి కి చెందిన గ్లామర్ బైక్ చోరీతో పాటు కామారెడ్డి గంజ్ ఆవరణంలో ఫ్యాషన్ ప్రో బైకును అప్పగించకపోయిన ఘటనలో మల్లు పల్లి గ్రామానికి చెందిన వల్లపు గట్టు మల్లేశ్ ను విచారించగా అతను తన నేరాన్ని అంగీకరించాడు. అదే విధంగా అతను గతంలో కామారెడ్డి పట్టణం గంజ్ ఏరియాలో దొంగిలించిన మరొక ప్యాషన్ ప్రో బైక్ ను కూడా అతని దగ్గర నుండి సీజ్ చేసి, ఈ మేరకు ముగ్గురు నుండి నాలుగు బైకులను స్వాధీనం చేసుకొని వారిని జ్యూడిషల్ రిమాండ్ కు పంపినట్లు తెలిపారు. బైక్ దొంగతనాలను ఛేదించిన ఎస్.ఐ, పోలీస్ సిబ్బంది సదయ్య, రాజగౌడ్, రాము, ఇతర సిబ్బందిని సి.ఐ. సంపత్ కుమార్ అభినందించారు.

## ఉత్తునూరులో వైభవంగా శోభాయాత్ర



**టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్**

సదాశివనగర్ మండలం ఉత్తునూర్‌లోని శ్రీ ఖదేరాయ మహా దేవుని ఆలయ వార్షి కోత్సవం లో భాగంగా మంగళవారం శివ పార్వ తుల శోభయాత్ర రాత్రి వైభవంగా కన్నుల పండువగా నిర్వహించారు. స్వామివారిని రంగురంగుల పూలతో అందంగా అలంక రించారు. భజన సంకీర్తనలతో కోలలు వేస్తూ పాటలు పాడుతూ గ్రామంలోని ప్రధాన వీధుల గుండా డప్పు వాయిద్యాల మధ్య శోభయాత్ర సాగింది. భక్తులు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు


since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# వేసవిలో సాగు, త్రాగు నీటి సమస్య లేకుండా ప్రణాళికబద్ధమైన చర్యలు

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి





టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

రానున్న వేసవికాలంలో సాగునీటికి, త్రాగునీటికి ఎలాంటి సమస్య లేకుండా ప్రణాళికబద్ధమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సూచించారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో సాగునీరు, త్రాగునీరు, విద్యుత్ సరఫరా, రైతు భరోసా, యూరియా కొరత, రేషన్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ పాఠశాలల సందర్శన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, వచ్చే వేసవికాలం దృష్ట్యా ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా కార్యచరణ రూపొందించి నిరంతరం నీటి సరఫరాకు చర్యలు తీసుకోవడంతో పాటు రబీ సీజన్ కొరకు సాగునీటి సమస్య లేకుండా ప్రాజెక్టులు, చెరువులపై సమీక్షించి ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ సాగులో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఈ నేపథ్యంలో యూరియా కొరత లేకుండా చూడాలని తెలిపారు. వేసవికాలంలో వ్యవసాయానికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని, అర్హత గల ప్రతి రైతుకు రైతు భరోసా అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజాపాలనలో రేషన్ కార్డుల కొరకు అందిన దరఖాస్తులలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న జిల్లాలను మినహాయించి, మిగతా జిల్లాలో అర్హులైన లబ్దిదారులు రేషన్ కార్డులు అందించాలన్నారు. ప్రభుత్వ, గురుకుల పాఠశాలలను జిల్లా అధికారులు సందర్శించి, పాఠశాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. దినపత్రికలు, సోషల్ మీడియాలలో వచ్చే ప్రతికూల వార్తలపై సంబంధిత అధికారుల సమన్వయంతో స్పందించి, తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా జిల్లాలోని అన్ని ప్రాంతాలకు నీటిని అందించేందుకు అధికారుల సమన్వయంతో కార్యచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. జిల్లాలో వ్యవసాయ రంగానికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతు భరోసా పథకం క్రింద అర్హులైన అందరికీ పథకం అందించే విధంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు చేపడుతున్నామని, రేషన్ కార్డుల కొరకు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి వర్క్ షాప్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఏరియాలోని వర్క్ షాప్ కార్మికులు పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియం (ఏఐటియుసి) బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్య నారాయణ డిమాండ్ చేశారు. ఏఐటియుసి ప్రతినిధుల బృందం మంగళవారం ఏరియా వర్క్ షాప్ లో పర్యటించి, కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్య నారాయణ మాట్లాడుతూ, ట్రేడ్ మెన్స్ కార్మికులకు టూల్ కిట్స్ ఇవ్వాలని, అవుట్ డోర్ వెళ్లే కార్మికులకు వాహన కన్వియన్స్ అందించాలన్నారు. ఏరియాలోని కేకే 1 డిస్పెన్సరి నుండి ఎంపిటిసి వరకు గల కోల్ బెల్ట్ రహదారి గుంతల మయంగా మారడంతో కార్మికులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ రహదారి గుండా ప్రయాణించే కార్మికులు, కార్మికేతరులు తరచుగా ప్రమాదాలు పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మార్గం గుండానే సీహెచ్పీ లకు కోల్ ట్రాన్స్ పోర్ట్ చేయడం జరుగుతుందని, తక్షణమే ఏరియా జిఎం చొరవ తీసుకొని రోడ్డుకు మరమ్మతు చేయాలని కోరారు. వర్క్ షాప్ సమస్యలపై వర్క్ షాప్ యాక్టింగ్ డివైజిఎం కృష్ణారెడ్డి స్పందిస్తూ, ట్రేడ్ మెన్ కార్మికులకు టూల్ కిట్స్ నేడు అందజేస్తామని, అదేవిధంగా మిగిలిన సమస్యలను సైతం యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి, పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, సహాయ కార్యదర్శి సోమిశెట్టి రాజేశం, జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, ఏరియా నాయకులు ఏగ్గేటి రాజేశ్వర్ రావు, ఆంథోని దినేష్, పిట్ నాయకులు కన్నం వేణు, పారేపల్లి రాజేశం, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి, మైన్ కమిటీ, సేఫ్టీ కమిటీ నాయకులు కిరణ్, కె రాజయ్య, యాదవ్, కె రమేష్, కె వెంకట్రావు, బొడ్డుపల్లి సదానందం, డ్రైవర్లు కుమార్,సత్యనారాయణ, రవీందర్, సురేష్, రాజేందర్ లు పాల్గొన్నారు.

# పదవ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలో మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు జరుగనున్న 10వ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల ఏసిపి ప్రకాష్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ యాదయ్య లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో 10వ తరగతి పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు 10వ తరగతి వార్షిక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోసిట్ పరీక్ష ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.50 గంటల వరకు, ఫిజికల్ సైన్స్, బయాలజికల్ సైన్స్ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి 11 గంటల వరకు మినహా మిగతా పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. జిల్లాలో 49 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 9 వేల 189 మంది రెగ్యులర్, 221 మంది ఒక్కసారి అనుత్తీర్ణులైన విద్యార్థులు పరీక్ష రాయనున్నారని, పరీక్షల నిర్వహణలో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించడం జరిగిందని తెలిపారు. పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష సమయంలో 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష సమయానికి అనుకూలంగా టిజిఎస్ఆర్టిసి అధికారులు బస్సు సౌకర్యం కల్పించాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా అధికారులు పర్యవేక్షించాలని, ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, ప్రశ్నా, జవాబు పత్రాల సురక్షిత రవాణా కొరకు తపాలా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల పరిధిలోని పరీక్ష కేంద్రాలలో పారిశుద్ధ్యం నిర్వహణ పకడ్బంధీగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో వార్షిక పరీక్షలు విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా జిల్లా ఇంటర్మీడియట్ అధికారి, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యుల ఆత్మగౌరవ సభకు తరలి వెళ్లిన ఆర్ఎంపి, పిఎంపిలు



టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం

పిట్లం మండలంలోని ఆర్ఎంపీ,పిఎంపి రాష్ట్ర సంఘాల ఉమ్మడి వేదిక పిలుపు మేరకు మంగళవారం హైదరాబాద్ లో ఇందిరా పార్క్ వద్ద ఏర్పాటు చేసిన గ్రామీణ వైద్యుల ఆత్మగౌరవ సభకు పిట్లం మండల ఆర్ఎంపీ,పీఎంపీ వైద్యులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కమ్యూనిటీ పారా మెడిక్స్ గుర్తింపును ఇవ్వాలని కోరారు 2009 జీవో ప్రకారం శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు ఇవ్వాలి అన్నారు ఆర్.ఎం.పి పి ఎం పి లపై జరుగుతున్న దాడులు నిలిపివేసి కేసులు ఎత్తివేయాలని అన్నారు.

# ల్ వో సి అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్

భిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన అంకం పద్మ అనారోగ్యంతో బాధపడుతుండడంతో ఆపరేషన్ చికిత్స నిమిత్తం 2,50,000 రూపాయలను ప్రభుత్వం తరఫున ఎల్ .ఓ .సి రాష్ట్ర ప్రభుత్వం సలహాదారులు షబ్బీర్ అలీ అందచేశారు. కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఉన్నందున కాంగ్రెస్ నాయకులను సంప్రదించగా వెంటనే షబ్బీర్ అలీ కి ఈ విషయం చెప్పడంతో షబ్బీర్ అలీ వెంటనే స్పందించి నిమ్స్ హాస్పిటల్ డాక్టర్ తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి అంకం నరహరి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు .

# ఎస్బిఐ క్లర్క్ పరీక్ష వాయిద్య వేయాలని సబ్ కలెక్టర్కు బిసి సంఘం నేతల వినతి పత్రం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ రోజే ఉన్నటువంటిహెవిస్బిఐ క్లర్క్ పరీక్షను వాయిదా వేయాలని ఈ విషయాన్ని పై అధికారులు,ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లాలని సబ్ కలెక్టర్ కిరణ్మయి కిబీసీ సంఘం ద్వారా మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు.ఎమ్మెల్సీ పోలింగ్ ఉండడం, అదే రోజు ఎస్బిఐ క్లర్కు పరీక్ష ఉండడం వల్ల ఓటు హక్కును కోల్పోయే పరిస్థితి నెలకొందని, దీనివల్ల ఎస్బిఐ పరీక్షకు దూరమయ్యే అవకాశాలు ఉన్నాయని దీనిని దృష్టిలో పెట్టుకొని ఎస్బిఐ క్లారిటీ పోస్టు పరీక్ష వాయిదా వేయలని బీసీ సంఘం నాయకులు సబ్ కలెక్టర్ కిరణ్మయిని కోరారు.ఈ కార్యక్రమంలో పెంటసాయి, కొమ్ము సాయి కుమార్,జనేశ్వర్,ముదిరాజ్.పుట్ట వినయ్ కుమార్,బాలు.పట్టబద్రులు పాల్గొన్నారు.

# ఎస్జిటి ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నూతన ఉపాధ్యాయులకు సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పరిధిలో గల సోమేశ్వర్ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా ఉపాధ్యాయులుగా ఎంపికైన మహేందర్, శ్యామ్ గౌడ్ లకు ఎస్జిటి సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అయ్యాల సంతోష్మాట్లాడుతూ ఉపాధ్యాయులు సేవలు ఎంతో అవసరమని, విద్యార్థులను వారి నైపుణ్యాలను పెంపొందించే విధంగా కృషి చేయాలని అదేవిధంగా ఎల్లప్పుడూ ఎస్జిటి యూనియన్ సహకారం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మండల ప్రధాన కార్యదర్శి పోతుగంటి హన్మాండ్లు, కోశాధికారి శ్రీనివాస్ నాయక్, ఉపాధ్యక్షులు సంజయ్, తదితరులు, పాల్గొన్నారు.

# నసుల్లాబాద్ మండల కేంద్రంలో టీచర్స్ ఎమ్మెల్సీ పట్టబద్రులు ఎన్నికల ప్రచారం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ఎమ్మెల్సీ టీచర్స్ పట్టాబద్రుల ఎన్నికల ప్రచారం లో భారతీయ జనతా పార్టీ బలపరిచిన చిన్నమైల్ అంజిరెడ్డి కి మద్దతుగా బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లబాద్ మండలం కేంద్రం లో ప్రచారం చేయడం జరిగింది. ఇందులో పుట్ట బద్రుల ఓటర్ ఇంటి దగ్గరికి వెళ్లి చిన్నమైల్ అంజి రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వెయ్యమని అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బీజేపీ ప్రతినిధి హనుమన్ యాదవ్,బిజెపి మండల అధ్యక్షుడు సున్నం సాయిలు, ప్రధాన కార్యదర్శి మేకల రామన్న యాదవ్,అరిగే నారాయణ,కంది మల్లేష్, పాల్గొన్నారు.

# పాఠశాలను తనిఖీ చేసిన డీఈవో



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మండల పరిధిలోని పందెల్లపల్లి పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థుల యొక్క ఆంగ్ల సామర్థ్యాన్ని పరిశీలించారు. పాఠశాలలో రిజిస్టర్ రికార్డు తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వీరపనేని శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు .

# పట్నాలో కాల్పుల కలకలం..

హైదరాబాద్ : బీహార్ రాజధాని పట్నాలో కాల్పుల కలకలం చెలరేగింది. కాంకర్ బాగ్ ఏరియాలోని ఓ ఇంటి ఆవరణలో ఈ కాల్పుల ఘటన చోటుచేసుకుంది. ఒక భూ వివాదం విషయంలో చోటుచేసుకున్న గొడవ కాల్పులకు దారి తీసింది. దాంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు, స్పెషల్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. పోలీసుల రాకను గమనించిన దుండగులు తప్పించుకునేందుకు సమీపంలోని బిల్డింగులోకి వెళ్లారు. దాంతో పోలీసులు ఆ బిల్డింగును చుట్టుముట్టారు. దుండగులను లొంగిపోవాలని ఆదేశించారు. అనంతరం నలుగురు దుండగులను అదుపులోకి తీసుకున్నారు. మరికొందరు పారిపోయారు. పారిపోయిన నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ కాల్పుల్లో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని చెప్పారు. ఘటనపై ప్రతిపక్ష ఆర్జేడీ అగ్ర నాయకుడు, బీహార్ మాజీ డిప్యూటీ సీఎం తేజస్వి యాదవ్ స్పందించారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. సీఎం నితీశ్ కుమార్‌కు ప్రజల బాగోగులు పట్టిలేవని ఆరోపించారు.

TIMES OF VARTHA (19-02-2025)MAD_times of varha main (13-2).qxd 2/19/2025 5:54 AM Page 6

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# ఆడిట్‌తోనే వివో లోపాలను గుర్తించవచ్చు

- వివో తప్పిదాలకు వివో ఏలు, ప్రతినిధులే బాధ్యులు
- అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు
- ప్రతి రూపాయికి సరియైన ఆధారాలు చూపాలి
- వర్ధన్నపేట ఏపిఎం వీర్ల వేణు, సిబిఓ వెంకట్



వర్ధన్నపేట,18ఫిబ్రవరి,టైమ్స్ ఆఫ్ వార్త:

గ్రామైక్య సంఘాలలో నెలసరి జరిగే లావాదేవీలలో పొరపాట్లు జరిగితే వివో సహాయకులు (వివోఏలు), వివో ప్రతినిధులే బాధ్యత వహించాలని డిఆర్డిఎ ఏపీఎం వీర్ల వేణు, సిబిఓ ఆడిటర్ వెంకట్ సూచించారు. మంగళవారం వర్ధన్నపేట మండల కేంద్రంలో సెర్ప్ కార్యాలయంలో ఉప్పరపల్లి, నల్లబెల్లి, కట్ర్యాల, సంగెం మండలంలోని వెంకటాపూర్, నల్లబెల్లి గ్రామాల గ్రామైక్య రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 2024 నుండి సెప్టెంబర్ 2024 వరకు జరిగిన లావాదేవీలను డిఆర్డిఓ కౌసల్యాదేవి ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామైక్య సంఘాలను రికార్డులను తనిఖీ నిర్వహిస్తున్నామని తెలిపారు. సభ్య సంఘాల వసూలు చెల్లింపులకు సరియైన ఆధారాలు చూపాలని అన్నారు. అలాకాకుండా విధుల పట్ల అలసత్వం వహిస్తే సంబంధిత వివోఏలు, వివో ప్రతినిధుల పై చర్యలు తప్పవని హెచ్చరించారు. గుర్తించిన లోపాలను పై అధికారులకు నివేదికలు అందజేస్తామన్నారు. ఈ తనిఖీల్లో వారి వెంట సీసీలు గోలి కొమురయ్య, స్వామి, స్త్రీ నిధి మేనేజర్ కపిల్ వర్ధన్నపేట, సంగెం మండలాల వివోఏ లు, ప్రతినిధులు కట్ట రజిత, భవాని, వివోఏలు బిర్రు దయాకర్, మంజుల, బిక్షపతి, రాము, రాజా రాణి, ఎమ్మెస్ అకౌంటెంట్ రేవతి, సిఓ మురళి తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ నేషనల్ కబడ్డీ టోర్నమెంట్‌కు శ్రీనాథ్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

సీనియర్ నేషనల్ కబడ్డీ టోర్నమెంటుకు నిజామాబాద్ జిల్లాకు చెందిన శ్రీనాథ్ ఎంపికైనట్లు నిజామాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కే. గంగాధర్ రెడ్డి. ఇటీవల అదిలాబాద్ జిల్లాలో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల సీనియర్ కబడ్డీ ఛాంపియన్షిప్ లో శ్రీనాథ్ అద్భుత ప్రతిభను ప్రదర్శించాడు. దీంతో ఈనెల 14 నుంచి 17 వరకు హైదరాబాదులో నిర్వహించిన సన్నద్ధ శిబిరంలో శ్రీనాథ్ తనదైన శైలిలో ప్రతిభను ప్రదర్శించాడు. దీంతో తెలంగాణ రాష్ట్ర సీనియర్ పురుషుల జట్టులో చోటు సాధించాడు. తెలంగాణ రాష్ట్ర సీనియర్ పురుషుల కబడ్డీ జట్టులో చోటు సాధించిన శ్రీనాథ్ ఈనెల 20 నుంచి 23 వరకు ఒరిస్సా రాష్ట్రంలోని కటక్ లో జరిగే సీనియర్ నేషనల్ కబడ్డీ పోటీలలో తెలంగాణ రాష్ట్ర జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఈ సందర్భంగా జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు లింగయ్య, సంఘం బాధ్యులు సుబ్బారావు, శ్రావణ్ రెడ్డి, గంగారెడ్డి, హరిచరణ్, రాజ్ కుమార్, శ్రీనివాస్, గంగారెడ్డి, రాజేందర్, నాగార్జున, గంగాధర్, మచ్చేందర్, ధర్మరాజు గౌడ్, గంగారెడ్డి, కిషన్ రెడ్డి తదితరులు శ్రీనాథ్ ఎంపిక పట్ల అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## తెలంగాణ రాష్ట్ర జూడో అసోసియేషన్‌లో జిల్లా బాధ్యులకు అవకాశం

### రాష్ట్ర సంఘంలో జాయింట్ సెక్రటరీగా అభినవ్, ఈసీ మెంబర్‌గా అనిత, ఆర్గనైజింగ్ సెక్రటరీగా నవీన్‌లకు చోటు




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర జూడో అసోసియేషన్ నూతన కార్యవర్గంలో జిల్లా బాధ్యులకు అవకాశం లభించింది. తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గం ఎన్నిక హైదరాబాదులో జరిగింది. ఇందులో భాగంగా నిజామాబాద్ జిల్లా ప్రధాన వ్యవహరిస్తున్న మేకల అభినవ్ సహాయక కార్యదర్శిగా,డి.నవీన్ నిర్వహణ కార్యదర్శిగా,ఎల్.అనిత రాష్ట్ర కార్య వర్గ సభ్యురాలుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఉమ్మడి జిల్లాల బాధ్యులకు రాష్ట్ర సంఘంలో అవకాశాన్ని కల్పిస్తూ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు, జూడో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అబ్జర్వర్ జయరాజ్ ఈ సందర్భంగా వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ దాడి

### తాడ్ బిలోలిలో ఆరుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. నిజామాబాద్ ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ సింధు శర్మ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ అంజయ్య స్పెషల్ పార్టీ బృందాలు కుమ్మరంగా దాడులు చేపట్టిన నేపథ్యంలో రెంజల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తాడ్ బిలోలి గ్రామ శివారులో పేకాట స్థావరంపై దాడులు నిర్వహించారు. ఈ దాడిలో ఆరుగురు పేకాట రాయుళ్లు పట్టుబడగా వారి వద్ద నుంచి 5 ద్విచక్ర వాహనాలు, 4 సెల్ ఫోన్లు,రూ. 31,100లు స్వాధీనం చేసుకొని తదుపరి చర్యల కోసం రెంజల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ కి అప్పగించారు.

## సంగారెడ్డి - ఆకోలో జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం..




టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం

అంతర్గామా గ్రామం సిర్గాపూర్ మండలంకు చెందిన గైని సంగయ్య వయసు 50 సంవత్సరాలు వృత్తి వ్యవసాయం గారు తన భార్య అయిన గైని శకుంతల వయసు 45 సంవత్సరాలుతో కలిసి అంతర్గాం నుండి పెద్ద కొడపగల్ గ్రామానికి వెళుతుండగా మార్గ మధ్యంలో పిట్లం గ్రామం దాటిన తర్వాత అవేజ్ ఇటుక బట్టి వద్ద ఎన్ హెచ్ 161 పైన తనకు వెనుకవైపు ఉండి వస్తున్న బొలెరో వాహనం అతివేగంతో వచ్చి సంగయ్య యొక్క బైకు వెనుక వైపు నుండి ఢీ కొట్టగా బైక్ మీద ఉన్న సంగయ్య అతని భార్య కింద పడగా శకుంతల అక్కడికక్కడే మృతి చెందింది అని సంగయ్య కు బలమైన గాయాలు కాగా ఆసుపత్రికి తరలించారు సంగయ్య కొడుకు అయిన సతీష్ కుమార్ ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేయనైనది.

# మొక్కలను సంరక్షించాలి

### పేట్ సంగంలో నర్సరీ, పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశీష్ ఆశిష్ సాంగ్వాన్






టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి మండలంలోని పేట్ సంగంను సందర్శించడం జరిగింది. వేసవి కాలం దృష్ట్యా మొక్కలకు వాటరింగ్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం గాంధారి మండలం పేట్ సంగం గ్రామంలో రోడ్డుకిరువైపులా ఉన్న మొక్కలకు కలెక్టర్ నీళ్లు పోశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉష్ణోగ్రత పెరుగుతున్న సందర్భంలో మొక్కలకు ప్రతీ రోజూ నీళ్ళు పోయాలని, మొక్కలను సంరక్షించాలని తెలిపారు. చనిపోయిన మొక్కల స్థానంలో కొత్తగా మొక్కలను నాటాలని తెలిపారు. షిగ్రిగేషన్ షెడ్ నిర్వహణ సక్రమంగా లేదని, ఇంటింటి తడి,పొడి చెత్త సేకరణ నిర్వహించాలని, వర్మి కంపోస్టు తయారు చేయాలని తెలిపారు. చెత్తను గీతలో వేయకుండా ఇతర దూర ప్రాంతంలో వేయడం పై ఆగ్రహాన్ని వ్యక్తం చేసారు. వైకుంఠ ధామంలో మొక్కలను పెంచాలని సూచించారు. అనంతరం నర్సరీలో మొక్కల పెంపకం ను పరిశీలించారు. ఏయే మొక్కలు పెంచుతున్నారు, అవసరం మేరకు పెంచాలని తెలిపారు. ఫిజికల్ సైన్స్, ఇంగ్లీష్ సబ్జెక్టు లలో విద్యార్థులచే బోర్డుపై జవాబు రాబట్టిన కలెక్టర్. పేట్ సంగం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ని పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్ష లకు సన్నద్ధత పై హెడ్ మాస్టర్, టీచర్లను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఉదయం 5 గంటలకే నిద్రలేవడం అలవాటు చేసుకోవాలని, ఉదయం పూట చదువుకోవాలని తెలిపారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, చదువులో వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, సబ్జెక్టులో వారీగా రివిజన్ చేయించాలని తెలిపారు. పదవ తరగతి తర్వాత ట్రిపుల్ ఐటీ చదవాలని సూచించారు. ఆ దిశగా విద్యార్థులను తయారు చేయాలని అన్నారు. అనంతరం ఫిజికల్ సైన్స్, ఇంగ్లీష్ పాఠాలలోని ప్రశ్నలను అడిగి బోర్డులపై రాయించారు. విద్యార్థుల్లో దాగి వున్న ప్రతిభను కలెక్టర్ రాబట్టారు. పరీక్షల నేపథ్యంలో ఒత్తిడికి లోనుకాకుండా శ్రద్ధతో చదవాలని తెలిపారు. ఇష్టమైన, కష్టమైన సబ్జెక్టుల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అర్థం కాని సిలబస్ ఉంటే టీచర్ లను అడిగి సమస్యను నివృత్తి చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తెలిపారు. భోజనం వండేకు ముందు బియ్యం ను సరిగా కడగాలని తెలిపారు. పాఠశాలలు మిషన్ భగీరథ పైప్ లైన్ వేయాలని ఏఈఈ నీ ఆదేశించారు. మధ్యాహ్న భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, మండల ప్రత్యేక అధికారిని లక్ష్మీ ప్రసన్న, తహసీల్దార్ సతీష్ రెడ్డి, ఎంపీడీఓ రాజేశ్వర్, ఎంపీఓ లక్ష్మీ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.


# ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

### ఆశ్రమ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఐటీడీఏ పీవో రాహుల్

### టీచరుగా మారి విద్యార్థులకు పలు ప్రశ్నలు రాబట్టిన పిఓ

### విద్యార్థుల టాలెంట్ మెరుగుపడేలా విద్యను బోధించాలి





టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

మండల పరిధిలోని తిప్పనపల్లి తండాలో ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ గిరిజన ప్రాథమిక పాఠశాలను, చంద్రుగొండ లోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను మంగళవారం ఐటీడీఏ పీవో రాహుల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా తిప్పనపల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ, చొరవ, తీసుకొని విద్యాబోధన చేయాలన్నారు. ప్రతి ఒక్కరు సమయపాలన పాటించాలన్నారు. అక్కడినుండి చంద్రుగొండ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలకు చేరుకొని పాఠశాల భవనాన్ని పరిశీలించారు. పాఠశాల స్లాబ్ పూర్తిగా పాడై పెచ్చులు ఊడి పడుతున్న దృశ్యాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. వెంటనే అధికారులకు తాత్కాలిక మరమ్మత్తులు చేయించేందుకు నివేదిక తయారు చేయాలని ఆదేశించారు అనంతరం విద్యార్థుల వద్దకు వెళ్లి ఉపాధ్యాయుడిగా మారి కొన్ని ప్రశ్నలకు సమాధానాలు రాబట్టారు. ఇటీవల ఆయన స్వయంగా తయారు చేసిన ఉద్దీపకం పుస్తకాన్ని విద్యార్థులకు ఇచ్చి రాయించాలన్నారు. ఒకటి నుండి 5వ తరగతి లోపు విద్యార్థులకు ఇంగ్లీషు తెలుగులో రాయడం చదవటంతో పాటు గణితం పై పట్టు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అనంతరం విద్యార్థినిల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో సరిపడా బాత్రూములు లేవని ఆయన దృష్టికి తీసుకెళ్లగా వాటిని కూడా వెంటనే పరిష్కరించాలని అక్కడే ఉన్న అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ హెచ్ఎం ఎం బద్రు, ఐటీడీఓ చంద్రమోహన్, ఉపాధ్యాయులు వీరన్న, సునీత, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన తహశీల్దార్




టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని మంగళవారం తహశీల్దార్ బి సంధ్యారాణి పరిశీలించారు. ముందుగా పోలింగ్ బూత్ లో విద్యుత్ లైట్లు, ఫ్యాన్ సదుపాయాన్ని పరిశీలించారు. అలాగే ఓటర్లకు మంచినీటి సమస్య తలెత్తకుండా ఏర్పాటు చేయాలని స్థానిక అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈనెల 27వ తేదీన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగునున్న నేపథ్యంలో చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 83వ పోలింగ్ బూత్ ను సందర్శించడం జరిగిందన్నారు. ఈ పోలింగ్ ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని పోలింగ్ కేంద్రం వద్ద, టెంట్, మంచినీటి సదుపాయం, హెల్త్ క్యాంపు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కావున ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్ స్పెక్టర్ అక్బర్ బాబా, తదితరులు పాల్గొన్నారు.

## కంఠమహేశ్వర ఆలయ అభ్బృద్ధికి ఎమ్మెల్యే కేపి వివేకానంద రూ.1లక్ష విరాళం



వర్ధన్నపేట,18ఫిబ్రవరి,టైమ్స్ ఆఫ్ వార్త:

శ్రీ కంఠమమహేశ్వర ఆలయ అభ్బృద్ధికి ఖుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపి వివేకానంద రూ.1లక్ష విరాళం అందజేశారు. మంగళవారం హైద్రాబాద్ లోని ఖుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ నివాసంలో ఇల్లంద గ్రామ గౌడ సంఘం సభ్యులు గ్రామ ప్రముఖులు కస్తూరి బాలరాజు ద్వారా ఎమ్మెల్యే వివేకానంద ను మర్యాదపూర్వకంగా కలిసి గ్రామంలోని కంఠమహేశ్వర స్వామి, రేణుక ఎల్లమ్మ దేవాలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వివేకానంద ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయంగా ఒక లక్ష రూపాయలు విరాళంగా అందజేసినట్లు సంఘ సభ్యులు తెలిపారు. గౌడ సంఘం సభ్యులు మాట్లాడుతూ గౌడ సామాజిక వర్గానికి చెందిన హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద తమ విజ్ఞప్తి మేరకు ఆలయాల అభివృద్ధి కోసం లక్ష రూపాయలు విరాళం అందజేసి ఉదారతను చాటుకున్నా రని, అందుకు గాను ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐనవోలు దేవస్థానం కమిటీ మాజీ చైర్మన్ సట్ల కుమారస్వామి, గౌడ సంఘం అధ్యక్షులు సమ్మెట సూరి, ఉపాధ్యక్షులు సట్ల సూరి, సంఘం సభ్యులు కత్తి వేణు కుమార్, సమ్మెట యాకయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, పెదగోని కవిరాజు, సట్ల సమ్మయ్య, సట్ల సాయిలు, సట్ల నర్సింహులు, పెదగోని కోటి, సట్ల కుమారస్వామి, సట్ల శ్రీను, పోశాల లక్ష్మీనారాయణ, తాళ్లపెల్లి ఎల్లయ్య, గడ్డం సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (19-02-2025)MAD_times of varha main (13-2).qxd 2/19/2025 5:54 AM Page 7



# సైబర్ నేరాల కట్టడిలో రోల్ మోడల్ తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)..

పవర్ గ్రిడ్‌లపై కూడా సైబర్ దాడులు జరిగాయని ఉదహరించారు. కానీ సమర్థవంతంగా భారతీయ టెకీలు దాన్ని నిలువరించగలిగారని చెప్పారు. గణాంకాల ప్రకారం దేశంలో 15వేల సైబర్ క్రైం కేసులు నమోదయ్యాయనీ, వివిధ కారణాలతో నమోదు కాని కేసులు దీనికి రెండింతలు ఉంటాయని తెలిపారు. డేటా చౌర్యాన్ని నిరోధించడమే అతిపెద్ద సవాలుగా ఉందన్నారు. దానికోసమే దావోస్ పర్యటనలో గూగుల్‌తో 1 గిగావాట్ సామర్థ్యం కలిగిన డేటా సెంటర్ ఏర్పాటుకు ఒప్పందం చేసుకున్నామని వివరించారు. ప్రజలకు డిజిటల్ రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని స్పష్టంచేశారు. కార్యక్రమంలో డీజీపీ జితేందర్, హోంశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవిగుప్తా, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖాగోయల్ స్వాగతోపన్యాసం చేశారు.



## గోయాస్‌తో ఒప్పందం

బ్రెజిల్‌కు చెందిన గోయాస్ హబ్ రాష్ట్రంలోని టీహబ్‌తో కలిసి పనిచేసేందుకు అవగాహన ఒప్పందం చేసుకుంది. హెచ్‌ఐసీసీలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో టీహబ్ ఫౌండేషన్ సీఈవో సుజిత్, బ్రెజిల్‌కు చెందిన గోయాస్ స్టేట్ సైన్స్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్స్ సెక్రెటరీ జోస్ ఫ్రెడెరికో లైరా నెట్టో ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఐటీ, అగ్రి–టెక్, హెల్త్‌కేర్, బయోటెక్, మైనింగ్ రంగాల్లో ఈ సంస్థలు కలిసి పనిచేస్తాయి.

# ఇక వ్యూహాత్మక భాగస్వామ్యం!

(మొదటి పేజీ తరువాయి)..

నరేంద్ర మోడీ, ఖతార్ అమీర్ షేక్ తమీమ్ బిన్ హమద్ అల్‌థని మంగళవారం హైదరాబాద్ హౌస్‌లో విస్తృత శ్రేణిలో చర్చలు జరిపారు. వాణిజ్యం, ఇంధన శక్తి, పెట్టుబడులు, సృజన, టెక్నాలజీ, ఆహార భద్రత, సంస్కృతి, ప్రజల మధ్య సంబంధాలపై దృష్టితో భారత్ ఖతార్ సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి పెంచేందుకు నిర్ణయించారు. వారు పరస్పర ప్రయోజనకర ప్రాంతీయ, ప్రపంచ సమస్యలపైకూడా అభిప్రాయాలు పరస్పరం తెలియజేసుకున్నారు' అని ఎంఇఎ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ 'ఎక్స్' పోస్ట్‌లో వెల్లడించారు. భారత్, ఖతార్ మధ్య ప్రగాఢ చారిత్రక మైత్రి, విశ్వాసం, పరస్పర గౌరవంతో కూడిన సంబంధాలు ఉన్నాయని, ఇటీవలి సంవత్సరాల్లో వాణిజ్యం, పెట్టుబడి, ఇంధన శక్తి, టెక్నాలజీ, సంస్కృతి, ప్రజల మధ్య సంబంధాలతో సహా రెండు దేశాల మధ్య అనుబంధం దృఢతరం అవుతూనే ఉందని ఎంఇఎ అంతకుముందు తెలియజేసింది. ఉభయ నేతలు హైదరాబాద్ హౌస్‌లో చర్చలు జరుపుతుండగా, ఈ 'ప్రత్యేక భారత్ ఖతార్ భాగస్వామ్యం'లో 'కొత్త మైలురాయి' నెలకొనబోతున్నదని ఎంఇఎ 'ఎక్స్' పోస్ట్‌లో సూచించింది. భారత్, ఖతార్ మధ్య రెండు పన్నుల విధానాన్ని తప్పించేందుకు, ఆదాయంపై పన్నుల విషయంలో ద్రవ్యం ఎగవేతను నివారించేందుకు సవరించిన ఒక ఒప్పందాన్ని కూడా కుదుర్చుకున్నట్లు హైదరాబాద్ హౌస్‌లో ఒప్పందాల మార్పిడి కార్యక్రమంలో ప్రకటించారు. ఖతార్ ప్రధాని, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పరస్పరం ఒప్పందం అందజేసుకున్నారు. ప్రధాని మోడీ నిరుడు ఫిబ్రవరిలో గల్ఫ్ దేశం ఖతార్‌ను సందర్శించిన దాదాపు ఏడాది తరువాత ఖతార్ అమీర్



సోమవారం సాయంత్రం ఢిల్లీ చేరుకున్నారు. ఆయనకు అరుదైన మర్యాదపురస్సరంగా ప్రధాని మోడీ సోమవారం సాయంత్రం ఢిల్లీ విమానాశ్రయంలో సాదర స్వాగతం పలికారు. ఆ తరువాత ఖతార్ అమీర్‌ను విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ కలుసుకున్నారు.

# క్రీడలతో మానసిక ప్రశాంతత శారీరక దృఢత్వం కలుగుతుంది

- యువత ఆన్లైన్ గేమ్ లకు దూరంగా ఉండాలి
- క్రికెట్ టోర్నమెంట్ లీగ్ లో పోలీస్ టీంపై జర్నలిస్టు టీం విజయం
- ఏసిపి అంబటి నర్సయ్య, సిఐ శ్రీనివాస్

వర్ధన్నపేట,18ఫిబ్రవరి,టైమ్స్ ఆఫ్ వార్త:



వర్ధన్నపేట మండలం అంబేద్కర్ నగర్ గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ మొదటి లీగ్ లో విజయం సాదించిన జర్నలిస్ట్ టీం కి రెండో లీగ్ లో మంగళవారం వర్ధన్నపేట పోలీస్ టీం కి వర్ధన్నపేట జర్నలిస్ట్ టీం కి మ్యాచ్ ఏర్పడగా, వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య టాస్ వేసి ప్రారంభించారు. టాస్ గెలిచిన పోలీస్ టీం ఫీల్డింగ్ ఎంచుకోగా, మొదట బ్యాటింగ్ చేసిన జర్నలిస్ట్ టీం నిర్ణత 12 ఓవర్లల్లో 95 పరుగులు చేసి 7 వికెట్లు కోల్పోయింది. తర్వాత 96 పరుగుల లక్ష్య చేదనలో పోలీస్ టీం 79 పరుగుల వద్ద అలౌట్ కాగా, పోలీస్ టీం పై వర్ధన్నపేట జర్నలిస్ట్ టీం 16 పరుగుల తేడా తో జర్నలిస్ట్ టీం విజయం సాధించారు. బ్యాటింగ్ లోను, బౌలింగ్ లోను ప్రతిభ కనబర్చిన క్రీడా కారులను ఏసీపీ నర్సయ్య, సిఐ శ్రీనివాస్ అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ... యువత పెడదారిన పడకుండా క్రీడలు దోహదపడతాయని ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తి తో ఆటలు ఆడడం వల్ల మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వాన్ని కలిగి ఉంటారని, యువత మొబైల్ ఫోన్ వాడకం తో ఆన్లైన్ గేమ్స్ ఆడడం వల్ల ఆర్థిక, ప్రాణ నష్టం వాటిల్లుతుందని, గ్రౌండ్ లో ఆటలు ఆడడం మానసిక ఉల్లాసంతో పాటు, లోన్లీ ఫీలింగ్ ఉండదని తెలిపారు. టోర్నమెంట్ నిర్వహిస్తున్న అంబేద్కర్ యూత్ సభ్యులను ఏసీపీ అంబటి నర్సయ్య అభినందించారు. ఈ మ్యాచ్ లో వర్ధన్నపేట సర్కిల్ ఎస్సైలు చందర్, శ్రావణ్, రాంచరణ్ తేజ్, కానిస్టేబుల్స్ అశోక్, రమేష్, చిరంజీవి, రవి, రాజేష్, సర్వేష్, జర్నలిస్ట్ లు రమేష్, రఘు మాధవ్, సంపత్, అజీజ్, కుమార్, జయకృష్ణ, రాజేందర్, సతీష్, నరేష్, మురళి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# బాబా డెంబ్ దగ్గర భారీ అగ్ని ప్రమాదం..

హైదరాబాద్ : బాబా డెంబ్ ప్రాంతంలో మళ్లీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఒక్కసారిగా చెలరేగిన మంటలు ఉవ్వెత్తున ఎగిసిపడుతున్నాయి. ప్రమాదానికి సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. జమ్మూకశ్మీర్‌లోని శ్రీనగర్ సిటీలో ఈ బాబా డెంబ్ ఏరియా ఉంది. బాబా డెంబ్ సరస్సు పక్కనున్న అటవీ ప్రాంతంలో ఈ మధ్య తరచూ అగ్నిప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఆ క్రమంలోనే ఇవాళ మరోసారి అగ్ని ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. ఫైరింజన్‌ల సాయంతో మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు.

# ఉచిత సౌర విద్యుత్‌ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

వైరా విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ బండి శ్రీనివాసరావు

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



మండల పరిధిలోని రావినూతల గ్రామంలో విద్యుత్ శాఖ వారు విద్యుత్ వినియోగదారులకు సౌర విద్యుత్ వల్ల ప్రయోజనాలు తెలియజేస్తూ బోనకల్ మండలంలోని ప్రతి ఒక్క గ్రామానికి ప్రతి ఒక్క ఇంటికి, వ్యవసాయ మోటార్లకు ఉచిత సౌర విద్యుత్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవలని విద్యుత్ మీటర్ ఉన్న ప్రతి ఒక్కరు వ్యవసాయం మోటర్ ఉన్న ప్రతి ఒక్కరు తమ ఆధార్ కార్డులు ఫోన్ నెంబరు కరెంట్ బిల్లు వ్యవసాయ మోటార్ బిల్లు వ్యవసాయం భూమి యొక్క సర్వే నెంబరు విద్యుత్ శాఖ వారు వచ్చినప్పుడు వారికి ఇచ్చి సహకరించగలరని విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ బండి శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైరా అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కిరణ్ కుమార్ బోనకల్ విద్యుత్ శాఖ ఏఐ టి మనోహర్ లైన్స్మెక్టర్ లు జి.నరసింహారెడ్డి,పుట్టా. రవి కిరణ్ అక్కిసెట్టి వెంకటేశ్వర్లు లైన్మెన్లు ఎండి జమీర్ పాషా, కే నాగరాజు, అసిస్టెంట్ లైన్మెన్లు పాత కోటి అర్జున్, పసుపులేటి రమేష్, ముత్తినేని క్రాంతి కుమార్, అనిమల్స్ పోతురాజు తిరుపతిరావు, నంద్రు సురేష్ బాబు, తగరం రమేష్, గ్రామ ప్రజలు వట్టికొండ రామకృష్ణ,కొమ్మినేని ఉపేంద్ర, బోయినపల్లి రామయ్య, ఎస్ కే జానీ, ఎర్రగాన్ నాగేశ్వరరావు, ఎం పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద బాధితున్ని పరామర్శించిన ఎంపీ ఈటల రాజేందర్

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



ఇటీవలి కాలంలో బోనకల్ మండల కేంద్రాలు బైకును కారు ఢీ కొట్టిన సందర్భంలో బైక్ పై వెళ్తున్న గుగులోతు వసంత్రావుకు తీవ్ర గాయాలు అయ్యి ఖమ్మం ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. గుగులోతు వసంతరావు ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షుడు గుగులోతు నాగేశ్వరావుకు సోదరుడు కావడంతో మంగళవారం ఖమ్మం జిల్లాకు వచ్చిన భారతీ య జనతా పార్టీ కార్యవర్గ సభ్యుడు, ఎంపీ ఈటల రాజేందర్ ఆసుపత్రికి వెళ్లి గుగులోతు నాగేశ్వరరావు అన్నయ్య వసంత రావును పరామర్శించారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ... కొంతమంది నిర్లక్ష్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు జరిగి ఎదురుగా వస్తున్న వారికి నష్టం జరుగుతుందని, ప్రతి ఒక్కరు రోడ్డు మార్గంలో వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సృజన్ హాస్పిటల్ అధినేత డాక్టర్ ప్రసాద్ తో మాట్లాడి గుగులోతు వసంతరావుకు సంబంధించి ఆరోగ్య విషయాలు తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పెత్తి శుభాస్ రెడ్డి ,శనంపూడి సేది రెడ్డి, ఎమ్మెల్సీ జిల్లా ఇన్చార్జి చడా శ్రీనివాసరెడ్డి ,జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, డాక్టర్ శీలం పాపారావు, సేలిందర్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, జిల్లా ఉపాధ్యక్షులు బోయినపల్లి చంద్రశేఖర్, ఖమ్మం అసెంబ్లీ ఇంచార్జ్ అల్లిక అంజయ్య ,యువ మోర్చా జిల్లా అధ్యక్షులు ఉపేందర్ గౌడ్ ,మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు,ఛావా కిరణ్ చంద్రశేఖర్ మరియు భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రిలో ఒకే స్థలంలో.. ఒకే దేవతకు.. రెండు ఆలయాలు

- గందరగోళంలో ముదిరాజ్ కులస్తులు
- రెండో ఆలయ నిర్మాణానికి అనుమతులు ఎక్కడివి...?

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని మందమర్రి పట్టణంలో ముదిరాజ్ ల ఆరాధ్య దైవం పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి ముదిరాజ్ లు ముందుకు వచ్చి గతంలో ఆలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి, బేస్మెంట్ నిర్మించి, ఫిల్లర్ ల కొరకు రాడ్లు సైతం ఏర్పాటు చేశారు. తాజాగా ముదిరాజ్ కులస్తులు ఫిబ్రవరి 19న ఆలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహిస్తున్నట్లు ప్రకటించడంతో ఆలయ నిర్మాణంపై ముదిరాజ్ సోదరుల్లో గందర గోళం నెలకొంది. పట్టణంలో ముదిరాజ్ ల జనాభా అధికంగా ఉండడంతో గత తెలంగాణ ఉద్యమం సందర్భంగా ముదిరాజ్ ల ఐక్యంగా ముందుకు వచ్చి, ఉద్యమంలో చురుగ్గా పాల్గొని, సాధించగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో అప్పటి ఎమ్మెల్యే నల్లాల ఓదెలు ముదిరాజ్ ల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చిన అది కార్య రూపం దాల్చలేదు. గత 2019 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అప్పటి టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్ పెద్దమ్మతల్లి ఆలయానికి కృషి చేస్తానని హామీ ఇచ్చి, ఎమ్మెల్యే గా గెలిచిన అనంతరం ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో పాటు ఆలయానికి పట్టణంలోని సిఈఆర్ క్లబ్ సమీపంలో స్థలం సైతం కేటాయించడం దీనిలో భాగంగా ముదిరాజ్ సోదరులు ఆలయ నిర్మాణానికి ముందుకు వచ్చి, నిర్మాణ పనులు సైతం ప్రారంభించారు. తాజాగా ముదిరాజ్ కులస్తుల ఫిబ్రవరి 4న అదే స్థలంలో పాత గుడికి కొంచెం ముందుకు మరో పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి పూజా కార్యక్రమం నిర్వహించి, ముగ్గు పోశారు. మరల ఫిబ్రవరి 19న ఆలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహిస్తున్నట్లు ప్రకటించడంతో ముదిరాజ్ కులస్తులలో ఐక్యతరాగం లేక గందరగోళ వాతావరణం నెలకొందని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. గతంలో ఆలయ నిర్మాణానికి కులస్తులు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా విరాళాలు ప్రకటించి, ఆలయ నిర్మాణానికి అందించగా, పట్టణానికి చెందిన కులస్తుడు జిల్లాలో ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ యజమాని ఆలయ నిర్మాణానికి పెద్ద ఎత్తున విరాళం ప్రకటించి, దగ్గరుండి నిర్మాణ పనులు ప్రారంభించాలని కులస్తులకు సూచించారు. కాగా అదే కులంలోనే మరో వర్గం భూమి పూజ నిర్వహిస్తున్నమంటూ ప్రకటించడంతో కులస్తుల్లో ఐక్యత లోపం స్పష్టంగా కనిపిస్తుందనే వాదన పట్టణంలో బలంగా వినబడుతుంది .

## ఒకే స్థలంలో రెండు ఆలయాలు?

పట్టణంలోని సిఈఆర్ క్లబ్ సమీపంలో పెద్దమ్మ తల్లిని ఆలయ నిర్మాణానికి కులస్తుల ముందుకు వచ్చి భూమి పూజ నిర్వహించగా, తాజాగా మరో వర్గం సైతం అదే స్థలంలో ఆలయ నిర్మాణానికి ఉపక్రమించడంతో ఒకే స్థలంలో రెండు ఆలయాల నిర్మాణం ఎలా సాధ్యమవుతాయని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఏదైనా ప్రార్థన మందిరం గుడి గాని, చర్చి గాని, మసీదు కాని నిర్మించాలంటే జిల్లా కలెక్టర్ నుండి తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. ఒకే స్థలంలో ఒకే దేవతకు సంబంధించి రెండు ఆలయాల నిర్మాణానికి అనుమతులు లభించాయా లేదా అనేది బేతాళ ప్రశ్నగా గోచరిస్తుంది. జిల్లా ఉన్నతాధికారులు ఒకే స్థలంలో రెండు ఆలయాలకు అనుమతులు ఇచ్చారా అనే అనుమానాలు కుల సోదరులు సైతం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ప్రస్తుతం నిర్మించాలని తలచి, భూమి పూజ చేస్తున్న చోట ఆలయాన్ని నిర్మిస్తే, మొదట నిర్మాణ పనులు ప్రారంభించిన ఆలయానికి దారి సైతం ఉండదు. ఒకవైపు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున బిసి ఉద్యమం జరుగుతుండగా, బీసీలలోని మెజార్టీ కులస్తులైన ముదిరాజ్ కులస్తులు ఐక్యంగా ఉండి, ఆలయ నిర్మాణానికి కృషి చేయాల్సింది పోయి, పంతాలకు, పట్టింపులకు పోయి, ఒకే స్థలంలో ఒకే దేవతకు రెండు ఆలయాలను నిర్మించాలని రెండు వర్గాలుగా విడిపోవడం సరైనది కాదనే వాదనలు బలంగా వినబడుతున్నాయి. కేవలం గుడి పేరు మీద వసూలు చేసే చందాలు, గుడిపై ఆధిపత్యం కొరకే ఈ గ్రూపు తగాదాలకు తెరతీస్తూ, హిందువుల తోపాటు కులస్తుల మనోభావాలకు భంగం వాటిల్లేలా ఒకే దేవత మూర్తికి సంబంధించి రెండు ఆలయాలను పక్కపక్కనే నిర్మించాలని పూనుకున్నారనే గుసగుసలు సైతం వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా రాష్ట్ర, జిల్లా ముదిరాజ్ కుల సంఘాల బాధ్యులు, పట్టణ కుల సంఘంలో ఉన్న ఐక్యత లోపాన్ని గుర్తించి, దానిని ఆదిలోనే తుంచి వేసి, ముదిరాజ్ కులస్తులందరూ ఒకే వేదిక మీద ఉండి, పని చేసేలా కృషి చేసి, బీసీ ఉద్యమానికి దిక్సూచిగా నిలవాలని పలువురు కోరుతున్నారు.

## స్థలం ఎంపికలోనూ లోపించిన ఐక్యత



ముదిరాజ్ కులస్తులతో పాటు అనేకమంది ఇంటి ఈలవేల్పుగా కొలిచే పెద్దమ్మ తల్లి ఆలయాన్ని నిర్మించాలని ముదిరాజ్ కులస్తులు ముందుకు రావడం అభినందనీయమే. అయినప్పటికీ గుడి నిర్మించాలనే శ్రద్ధ కన్నా వారికి చందాలు, గుడిపై ఆధిపత్యం పై ఉన్న శ్రద్ధ మూలంగా స్థలం ఎంపికలోను సైతం ముదిరాజ్ లు తొందర పడ్డారని పలువురు అభిప్రాయపడుతున్నారు. నిర్మించ తలపెట్టిన స్థలానికి సమీపంలోనే సింగరేణి క్వార్టర్లకు సంబంధించిన సెప్టిక్ ట్యాంకులు ఉండగా, మరోపక్క పెద్ద వాగు కలదు. వాగును అనుకొనే పెద్దమ్మతల్లి గుడి నిర్మాణం జరుగుతుండగా, సెప్టిక్ ట్యాంక్ సమీపంలో ఉండటంతో గుడి నిర్మాణమైన తర్వాత భక్తులు, ప్రజలు గుడి ఆవరణలో ప్రశాంతంగా సేదదీరే అవకాశం ఉండదని, ఏదైనా కార్యక్రమం గుడి ఆవరణంలో నిర్వహించాలన్న దుర్గంధం తప్పదు. దుర్గంధంలోనే అమ్మవారిని భక్తులు ఎలా దర్శించుకుంటారని పట్టణ ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. ఇప్పటికైనా ముదిరాజ్ కులస్తులు తమలోని ఆధిపత్య పోరుకు స్వస్తి పలికి, అందరు ఐక్యమై, పట్టణంలో ముదిరాజ్ కులస్తుల, హిందువుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి గుడి నిర్మాణాన్ని చేపట్టి, పూర్తి చేయాల్సిందిగా పట్టణ ప్రజలు కోరుతున్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999